మత్స్యకారులకు ప్రాధాన్యత : ఎంపీపీ



మిడ్జిల్ : తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులకు ఎంతో ప్రాధాన్యత ఇస్తుందని , ఆర్థికంగా ఎదగాలని ఉచితంగా చేప పిల్లలను ప్రభుత్వమే పంపిణీ చేస్తుందని ఎంపీపీ సుదర్శన్ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని నల్ల చెరువులో తెలంగాణ ప్రభుత్వం పంపిణీ చేసిన 60, 000 చేపపిల్లలను స్థానిక ముదిరాళ్లతో కలిసి చేప పిల్లలను చెరువులో వదిలారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్య మంత్రి కేసీఆర్ అన్ని వర్గాలు అభివృద్ధి చెందాలని, కుల వృత్తులపై ఆధా రపడి జీవిస్తున్న అందరికీ ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ప్రజలందరూ కూడా పనిచేస్తున్న ప్రభుత్వానికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వెంకట్ రెడ్డి,వార్డు సభ్యులు గోపాల్ ముదిరాజ్,ముదిరాజ్ సంఘం నాయకులు జంగిలయ్య, శ్రీనువాసులు, కృష్ణయ్య, బీ ఆర్ ఎస్ గ్రామ అధ్యక్షులు జగన్ గౌడ్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ మహబూబ్‌నగర్

1

శుక్రవారం | 6 అక్టోబర్ 2023 | www.navatelangana.com

ఓటర్ల తుది జాబితా విడుదల



హన్వాద : మండలంలో ఓటర్ల జాబితాను సరి చేస్తూ బుధవారం తహసీల్దార్ కిష్టయ్య నాయక్ సింగిల్ విండో వైస్ చైర్మన్ కృష్ణయ్య గౌడ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో 18 ఏళ్ల నిండిన యువతి యువకులు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు అలాగే ఓటర్ జాబితాలో తమ పేర్లు తప్పిపోయిన వారు సరి చేసుకునే అవకాశం వారం రోజులపాటు ఉంటుందని అన్నారు దీనిని మండలంలోని యువతీ యువకులు ఓటు నమోదు చేసుకునే వారు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఆర్ఐలు ప్రవీణ్ కుమార్ సాదిక్ సిబ్బంది పాల్గొన్నారు

కిరాయి.. కిరికిరీ

- చిరు ఉద్యోగులకు అద్దె కష్టాలు
- సొంత ఇల్లు లేక అవస్థలు
- నాగర్ కర్నూల్ గద్వాల- మహబూబ్‌నగర్ జిల్లాలో అవస్థలు అధికం
- ప్రభుత్వ హామీలు అమలుకు నోచుకోని వైనం

నిరుద్యోగులు సామాన్యులు మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారు. ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతు న్నారు. చాలీచాలని వేతనాలతో పాటు కూలి పనులు చేసుకునే పేదలు అద్దె భరించలేకపోతున్నారు. పట్టణీకరణ పెరగడంతో పాటు పేదల ఆర్థిక పరిస్థితులు రోజురోజుకు కృంగిపోతున్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వం అర్హులైన పేదలకు సొంత ఇంటిని నిర్మించి ఇస్తామన్న హామీ గాలికి పోయింది. దీంతో పేదలకు అద్దె భారం తప్పడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం పేదలకు అద్దె భారాన్ని తగ్గించి సొంతింటి నిర్మాణం చేసి ఇవ్వాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

నవ తెలంగాణ - మహబూబ్నగర్ ప్రాంతీయ ప్రతినిధి



పొద్దస్తమానం కూలి పనులు చేసుకుని రాత్రి పూట తల దాచుకుందామంటే గూడు లేకుండా పోయింది. 75 సంవత్సరాల స్వతంత్ర దేశంలో నేటికీ కూడు గూడు గుడ్డ కల్పించ లేదంటే పాలకులకు పేదల పట్ల ఉన్న చిత్తశుద్ధి ఏ పాటిదో మనకు అర్థమవుతుంది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకం పేరుతో పలు పర్యాయాలు పక్కా ఇండ్ల నిర్మాణం చేసి ఇచ్చారు. వాటిపై ఎన్ని విమర్శలు వచ్చినా సొంతింటి కల పాక్షికంగా నెరవేరింది అన్నది నగ్నసత్యం. గతంలో అధికారిక లెక్కల ప్రకారం ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో 4 లక్షల 75 వేల మందికి ఇందిరమ్మ ఇండ్లను నిర్మించి ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పడగానే చేసిన సమగ్ర సర్వేలో ఇంకా 5 లక్షల మందికి పైగా సొంత ఇండ్లు లేవని నివేదిక వచ్చింది. అందులో 1, 25 లక్షల మందికి ఇంటి జాగా సొంత ఇల్లు లేదని తేలింది. ఈ పరిస్థితుల్లో రాష్ట్ర ప్రభుత్వం రెండు పడకల గదుల నిర్మాణం ప్రతి ఒక్క అర్హునికి అందిస్తామనీ హామీ ఇచ్చారు. ఒక్కో ఇంటికి 5 లక్షలు ఖర్చు పెడతామన్నారు. జాగా లేకపోతే ప్రభుత్వమే సమకూరుస్తుందని చెప్పారు. ఈ మాటలను నమ్మిన పేదలు సొంత ఇల్లు కల నెరవేరుతుందని ఆశపడ్డారు. ఉమ్మడి జిల్లాలో కొన్ని ప్రాంతాలలో అట్టహాసంగా ప్రవేశపెట్టిన రెండు పడకల గదుల నిర్మాణం చేయడంలో పూర్తిగా విఫలమైంది. మహబూబ్నగర్ జిల్లాలో మాత్రం 5600 ఇండ్లను నిర్మించారు. మిగతా ప్రాంతాలలో పూర్తిస్థాయిలో ఇంటి నిర్మాణం జరగలేదు. నారాయణపేట వనపర్తి గద్వాల నాగర్ కర్నూల్ జిల్లా అరకురా నిర్మించినప్పటికీ పూర్తిస్థాయిలో పేదలకు అందలేదు.

అద్దెలతో అవస్థలు..

ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లాలో అద్దెలతో సామాన్యుడు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహబూబ్నగర్ లాంటి జిల్లా కేంద్రంలో దినసరి కూలీలు అనేకమంది అద్దె ఇళ్లలో ఉంటున్నారు. రోజుకు 300 కూలితో నెలకు 9000 సంపాదిస్తున్నారు. వీరు సంపాదించిన వేతనంలో 5000 ఇంటి అద్దెకే సరిపోతుంది. ఇక పిల్లల చదువులు వైద్యం ఆహారం కూరగాయలు రవాణా ఖర్చులు శుభకార్యాలు వీటన్నిటికీ వేతనం సరిపోవడం లేదు. నిరుద్యోగి సమస్య ఒకనాటితం ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజన కార్మికులు సైతం అద్దె ఇంట్లో ఉంటున్నారు. వీరికి వచ్చే వేతనం తిండికే సరిపోవడం లేదు. అదనంగా ఏమైనా ఖర్చులు వస్తే అప్పులు చేయాల్సిన పరిస్థితి నెలకొంది. మధ్య తరగతి ఉద్యోగులు అయినా ఉపాధ్యాయులు రెవిన్యూ పంచాయతీ రాజ్ రంగాలలో పనిచేస్తున్న వారు అద్దె సమస్యను ఎదుర్కొంటున్నారు. వీరికి 25వేల నుండి 40,000 ఆదాయం వచ్చినప్పటికీ సొంత ఇంటి నిర్మాణం చేసుకోలేకపోతున్నారు. దీంతో ఎక్కువమంది అద్దె ఇళ్లలోనే నివసిస్తున్నారు. పద్యలు చెల్లించలేని దయనీయ స్థితిలో పేదలు ఉన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల కోసం తీసుకువచ్చిన రెండు పడకల గదుల నిర్మాణాన్ని అమలుచేసి సొంతింటి కల నెరవేర్చాలని పలు పార్టీలు ప్రజాసంఘాలు కోరుతున్నాయి.

గృహలక్ష్మితో చెదిరిన కల..

రెండు పడకల గదుల నిర్మాణం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మొదట జాగాతో పాటు ఐదు లక్షల రూపాయలను ఖర్చు పెడతామన్నారు. తరువాత 5 లక్షల నుంచి గృహలక్ష్మి పేరుతో 3 లక్షలకు తగ్గించారు. ఇది కూడా సొంత జాగా ఉంటేనే గృహలక్ష్మి వర్తిస్తుంది. గృహలక్ష్మి కింద వచ్చే మూడు లక్షలు ఏ మూలకు సరిపోవు. నిర్మాణ ఖర్చులు భారీగా పెరగడంతో సొంతింటి కల చెదిరే పరిస్థితులు నెలకొన్నాయి.

ఏజెన్సీ వాసులకు ఆశాభంగం..

అచ్చంపేట కొల్లాపూర్ లింగాల అమ్రాబాద్ పరిధిలో ఏజెన్సీ వాసులు అధికంగా ఉన్నారు. నల్లమల ప్రాంతంలో ఉండే ఏజెన్సీ చెంచులు గూడెంలో నివసిస్తున్నారు. అడవి కాషా గడ్డితో వేసుకున్న గుడిసెల్లో నివసిస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతంలో 3200 కుటుంబాలు నివసిస్తున్నాయి. వీరంతా చలికి వణుకుతూ ఎండకు ఎండుతూ బిక్కు బిక్కుమంటూ కాలం వెళ్లదిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రెండు పడకల గదుల నిర్మాణం అయితే వీరికి సొంత ఇంటి కల నెరవేరుతుంది. గృహలక్ష్మి పేరుతో కొత్త పథకాన్ని తీసుకురావడం వలన సొంతింటి సౌధం చేదిరినట్లు అయింది.

సగం జీతం ఇంటి అద్దెకే..



జీతం వస్తుందన్న మాటే కానీ పెరిగిన ఖర్చుల వల్ల ఏ మూలకు సరిపోవడం లేదు. పిల్లల పాఠశాల ఫీజులు వైద్యం ఆహారం రవాణాచార్యులు పెరిగాయి. ఈఎంఐ పాల బిల్లు విద్యుత్ చార్జీల వంటివి భయపెట్టిస్తున్నాయి. సొంత ఇంటికి పాస్టర్ ప్రభుత్వం సహకరిస్తే ఆర్థికంగా కొంత వెసలపాటు కలుగుతుంది.

– పీ. వెంకటస్వామి, నాగర్ కర్నూల్

సొంతింటి నిర్మాణం కోసం కృషి చేయాలి..



నాగర్ కర్నూల్ జిల్లాలో సొంతిల్లు లేక పేదలు అద్దె ఇల్లు నివసిస్తున్నారు. ఐదు లక్షలతో రెండు పడకల గదుల నిర్మాణం అంటే పేదలు సంతోషపడ్డారు. పెరుగుతున్న ధరలతో బడ్జెట్ను పెంచాల్సింది పోయి గృహలక్ష్మి పేరుతో మరింత తగ్గించారు. ఇంటికి మూడు లక్షలయితే నిర్మాణం పూర్తి చేయడం కష్టమే. గృహలక్ష్మి స్థానంలో ఐదు లక్షలతో రెండు పడకల గదుల నిర్మాణాన్ని చేసి ఇవ్వాలి.

– ఆర్ శ్రీనివాసులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్.

మన్యంకొండను పర్యటక కేంద్రంగా అభివృద్ధి చేస్తా : మంత్రి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

పేదల తిరుపతి గా పేరుగాంచిన మన్నెంకొండ దేవస్థానమును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తానని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సమాచార పురావస్తు శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ పేర్కొన్నారు. గురువారం మహబూబ్ నగర్ రూరల్ మండలం మన్యంకొండ అలివేలు మంగ దేవాలయం సమీపం నుంచి కొండ మీదికి నిర్మించే రోప్ వే, కొండపై నిర్మించే స్కైవాక్, అన్నదాన సత్రం సహా మిగతా మౌలిక వసతుల కోసం రూ.50 కోట్లతో చేపట్టిన నిర్మాణాలకు మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ భూమిపూజ చేశారు. అనంతరం రోప్ వేకు సంబంధించి ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను మంత్రి తిలకించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెలంగాణలో మొట్టమొదటి రోప్ వే ను మన్యంకొండ దేవాలయం వద్ద ఏర్పాటు చేయడం ఎంతో గొప్ప పేర్కొన్నారు. గతంలో ప్రసాద్ స్కీం ద్వారా నిధుల విడుదల కోసం కేంద్రానికి ప్రతిపాదనలు పంపిస్తే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తిరస్కరించినట్లు వెల్లడించారు. పేదల తిరుపతిగా పేరుగాంచిన మన్యంకొండ దేవాలయం వద్ద అభివృద్ధికి సహకరించాల్సిన కేంద్ర మంత్రి ఈ ప్రాంతానికి అన్యాయం చేశారని తెలిపారు. ఈ విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకుపోవడంతో రాష్ట్ర ప్రభుత్వం ద్వారానే పనులు చేపడుదామని చెప్పారని... రూ.50 కోట్ల నిధులను విడుదల చేశారని వివరించారు. ఏడాది లోపు రోప్ వే నిర్మాణం పనులను పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. స్విట్జర్లాండ్ దేశంలో ఉన్న రోప్ వే తరహాలో మన్యం కొండ రోప్ వే రూపుదిద్దుకుంటుందని అన్నారు. రాష్ట్రానికే గర్వకారణంగా నిలిచే రోప్ వే ను మంజూరు చేసినందుకు ముఖ్యమంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్, టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ ఎండి మనోహర్, జిల్లా గ్రంథాలయాల సంస్థ చైర్మన్ రాజేశ్వర్ గౌడ్, ఎంపీపీ సుధా శ్రీ, జెడ్పీటీసీ వెంకటేశ్వరమ్మ రవీందర్ రెడ్డి, వైస్ ఎంపీపీ అనిత పాండురంగారెడ్డి, ముడా డైరెక్టర్ అంజనేయులు, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్ యాదవ్, రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రాజేశ్వర్ రెడ్డి, రోప్ వే కన్స్ట్రక్షన్ కంపెనీ ఎండీ రచన ముఖర్జీ, మన్యంకొండ దేవస్థానం చైర్మన్ అలహరి మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన

- పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే



బాలానగర్ : అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు ప్రజాప్రతినిధులు గ్రామాలలో అభివృద్ధి చేసిన పనులను గురువారం బాలానగర్ మండలంలోని బోడో జానంపేట .పెద్దయ్య పల్లి. మోతీగనాపూర్ .గంగాధర్ పల్లి. సూరారం .ఉడిత్యాల .వీరన్న పల్లి. మాచారం .జల్లిగడ్డ నేరాలపల్లి గ్రామాలలో జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి 10 గ్రామాలలో తను చేసిన అభివృద్ధి పనులను ప్రారంభించారు. అనంతరం ఉడిత్యాల. సూరారం మూడు కోట్ల రూపాయల విలువ చేసే కాజీవంతెనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశంలోనే అభివృద్ధిలో తెలంగాణ నెంబర్ వన్ గా ముందుకు సాగుతుందని అన్నారు. నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలు, బీటీ రోడ్లు, సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజ్ పనులను ప్రారంభించారు. ప్రజలకు తాగునీరు, 24 గంటల నిరంతర విద్యుత్ , పింఛన్లు పంపిణీ చేసి దేశంలో ఎక్కడ లేని విధంగా అభివృద్ధి పనుల్లో ముందుకు సాగుతుందని అన్నారు. ఇతర రాష్ట్రాల ప్రజాప్రతినిధులు మన రాష్ట్రానికి వచ్చి అభివృద్ధి పనులను చూసి మేము కూడా ఇలానే చేయాలని ఆ రాష్ట్రాల ముఖ్యమంత్రులు ,మంత్రులు తెలుసుకుంటున్నట్లు పేర్కొన్నారు. అనంతరం జెడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థిని విద్యార్థులకు టాలెంట్ బుక్కులను పంపిణీ చేశారు జడ్చర్ల నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో టాలెంట్ బుక్కులను ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్ తండ్రి కీర్తిశేషులు గంటల చిన్న నరసింహులు యాదవ్ పేరుపైన సత్య హరిచంద్ర విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆయన వెంబడి ఎంపీపీ కమల. డీసీఎంఎస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి. జీసీఎస్ చైర్మన్ వాలినాయక్ రాష్ట్ర గిరిజన నాయకులు లక్ష్మణ్ నాయక్. మార్కెట్ కమిటీ చైర్మన్ రజిని జగన్ నాయక్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులందరికీ బతుకమ్మ చీరలు : ఎంపీపీ



మిడ్జిల్ : అర్హులైన మహిళలందరికీ ప్రభుత్వం బతుకమ్మ చీరలు ఉచితంగా పంపిణీ చేస్తుందని ఎంపీపీ సుదర్శన్ , జెడ్పీటీసీ శశిరేఖ బాలు అన్నారు. జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు.. గురువారం మండలంలోని మసిగుండ్లపల్లి, వేముల, వాడ్యాల, మున్ననురు, రాణిపేట్, గ్రామాల్లో. ఆడపడుచులకు బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. తెలంగాణ రాష్ట్ర సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం పండగలను తలపించేలా ఆడపడుచులకు రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, బాదేపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ శ్యాంసుందర్ రెడ్డి, సర్పంచులసంఘం మండల అధ్యక్షులు జంగారెడ్డి, బీ ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు బేవిని పాండు యాదవ్, ఆయాగ్రామాల సర్పంచులు సుశీలమ్మ గోపాల్ రెడ్డి, మంగమ్మ ,శ్రీనివాసులు, నిరంజన్, జంగయ్య, జంగయ్య, ఆయా గ్రామాల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు పంచాయతీ కార్యదర్శులు, సుదర్శన్, మధు కుమార్, వెంకటేష్,ఏఎంసీ డైరెక్టర్ వీరా రెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు మంద భీమ్ రాజ్ , బీ ఆర్ ఎస్ నాయకులు మంగలి నరసింహ, వెంకటయ్య, రవీందర్, కేంగురి ఆంజనేయులు, వెంకటయ్య, సుకుమార్, నరసింహ, రాఘవరెడ్డి, వినోద్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కీళ్ల నొప్పులకు నడకే మందు

- ఎస్వీఎస్ ఆసుపత్రి మేనేజింగ్ డైరెక్టర్ కె.జె. రెడ్డి



మహబూబ్ నగర్ : కీళ్ల నొప్పులతో బాధపడుతున్న వారికి నడికే ఒక మందు అని ఎస్ వీ ఎస్ ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కేజేఆర్ రెడ్డి అన్నారు. ప్రపంచ ఆర్థరైటిస్ డే సందర్భంగా వారం రోజులపాటు ఎస్వీఎస్ ఆసుపత్రిలో నిర్వహించే శిబిరాలకు గురువారం పద్మావతి కాలనీలోని కృష్ణ ఆర్చీ నుండి వరకు నడక నిర్వహించారు. ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ 2011 జనాభా గణాంకాల ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 7 మిలియన్ డాలర్ల ప్రజలు కీళ్లవ్యాధితో బాధపడుతున్నట్లు ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించిందని గుర్తు చేశారు. మన దేశంలో ఏడు లక్షల మంది మన జిల్లాలో దాదాపు 1.20 వేలమంది ఈ వ్యాధితో బాధపడుతున్నట్లు ఒక అంచనా ఉందన్నారు. ప్రతి ఏడాది ప్రపంచ ఆర్థరైటిస్ డే సందర్భంగా ఎస్.ఎస్ ఆసుపత్రిలో ఈ వ్యాధితో బాధపడుతున్న వారికి వారం రోజుల పాటు ఉచిత క్యాంపులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి ఉచితంగా ఫీజియోథెరపీ టెస్టులు చేస్తామని తెలిపారు. ఆపరేషన్ అవసరమైన వారికి తక్కువ ఫీజుతో చేసి, పరికరాలు తక్కువ ధరకే ఇస్తున్నట్లు వారు వెల్లడించారు. 12న 10 సర్జరీలు లైవ్ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎంతమందికైనా సరే తక్కువ ధరలకే వైద్యం చేయడానికి ఆసుపత్రి సిద్ధంగా ఉందన్నారు. ఈ వ్యాధితో బాధపడుతున్న వారెవరు భయపడద్దని ఎంతో అధునాతనమైన వైద్య సౌకర్యాలు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ రామ్‌రెడ్డి, పీ ఆర్ ఓ ప్రసన్నకుమార్ వివిధ విభాగాల డాక్టర్లు విద్యార్థులు పాల్గొన్నారు.

వ్యక్తి దారుణ హత్య

హన్వాద : మండలంలోని నాగినేని పల్లి గ్రామంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మాదాసు రాములమ్మ (53) అదే గ్రామానికి చెందిన చెంచు నర్సింలు మధ్య గత కొంతకాలంగా చిన్న చిన్న గొడవలు ఉన్నదని తెలిపారు. రాత్రి మాట మాట పెరిగి రోకలితో తలపై బలంగా కొట్టడంతో ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవి తెలిపారు.

కడుపు మంటతో ఆశావర్కర్ల పోరాటం

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్
- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

ప్రాణాలు సైతం లెక్కచేయకుండా ప్రజల కోసం నిరంతరం పనిచేస్తూ కడుపు మంటతో ఆశా వర్కర్ల పోరాటం సాగుతుందని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ అన్నారు. ఆశా వర్కర్లు చేపట్టిన సమ్మె 11వ రోజు సందర్భంగా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆశా వర్కర్లు తరలివచ్చారు. గంటల తరబడి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా కే గోపాల్, నల్లవెల్లి కురుమూర్తి మాట్లాడుతూ ఎలాంటి వేతనం లేకుండా చేసే పనిని బట్టి డబ్బులు తీసుకుంటూ ప్రజలకు సేవలు అందిస్తున్న ఆశా వర్కర్ల శ్రమను ఈ ప్రభుత్వం గుర్తించడం లేదని ఆరోపించారు. గత వారం రోజులుగా జిల్లాకు రాష్ట్రం మంత్రులు పోటీపడి లక్షలు ఖర్చులు పెడుతూ పర్యటనలు చేస్తున్న ప్రజలకు సేవ చేస్తున్నా ఆశా వర్కర్ల గురించి మాట్లాడకపోవడం దారుణమన్నారు. కడుపులు మండి భర్త పిల్లలను వదిలేసి పోరాటం చేస్తున్న ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించకపోతే రాష్ట్రవ్యాప్తంగా పనిచేస్తున్న వేలాది మంది ఆశావర్కర్లతో ప్రగతి భవనం ముట్టడిస్తామని హెచ్చ రించారు. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న ఆశా కార్యకర్తలు తమ సమస్యలు పరిష్కరించాలని, ఫిక్స్ వేతనం రూ.18000 ఇవ్వాలని, ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. రిటైర్మెంట్ బెనిఫిట్ కింద రూ.5 లక్షలు, ప్రమాద బీమా రూ.5 లక్షలు ఇవ్వాలని, పారితోషికం లేని ఇతర పనులు ఆశాలతో చేయించరాదని, ఏఎన్ఎం పోస్టులలో ఆశాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, టీబీ వ్యాధిగ్రస్తుల స్పుటం డబ్బాలను ఆశలతో మోహించరాదని ఆశాల జాబ్ చార్ట్ విడుదల చేయాలని, ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో వైద్య ఆరోగ్యశాఖ నిర్వహించే అన్ని కార్యక్రమాలను గ్రామాలలో విజయవంతంగా ఆశలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వం చెప్పే అన్ని పనులను ఆశలు చేస్తున్నారని, వారికి పని భారాన్ని పెంచి, అనేక ఇబ్బందులు పెడుతున్న ప్రభుత్వం చెప్పే పనులు చేసుకుంటూ వెళుతున్నారు. కానీ ఈ ప్రభుత్వం ఆశాలను గుర్తించకుండా, పనిచేసేవారిగానే పరిగణలోకి తీసుకొని వారి శ్రమను దోచుకుంటుంది. ఆశలపై అధికారుల వేధింపులు ఆపాలని, ఆశాలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఈ సమ్మెను ఉధృతంగా చేస్తామని వచ్చే ఎన్నికల్లో ఆశాల సత్తా చాటుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి చంద్రకాంత్, సీఐటీయూ టౌన్ నాయకులు రాజ్ కుమార్, జిల్లా నాయకులు సత్తయ్య, కృష్ణయ్య, ఆశా వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు సుగుణ, సాధన, యూనియన్ జిల్లా నాయకురాలు సావిత్రి, యాదమ్మ, పద్మ, అమృత, శివ లీల, అలివేలు, సునీత, తదితరులులి పాల్గొన్నారు.

గెలిచే సీటును కోల్పోయే నిర్ణయం తీసుకోవద్దు

- కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి : రెండు సంవత్సరాలకు పైగా పార్టీని నమ్ముకుని ఈ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టాం. నామరూపాలు కోల్పోతున్న సమయంలో ప్రజలకు చేరువై వారికి జెండాను చేతికిచ్చి జై కాంగ్రెస్ అని పిచ్చాము. జెండాలు ఎజెండాలు గౌరవించని వారు ప్రజలను ఎలా గౌరవిస్తారు. ముందు పార్టీని గౌరవించాలి అప్పుడే ప్రజలు గుర్తిస్తారు. సొంత డబ్బులు ఖర్చు చేసి వివిధ ప్రభుత్వ రంగాలను బలోపేతమ్ చేయడంలో ఈ ప్రాంతంలో కీలక పాత్ర పోషించాలని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. ఆమనగల్ పట్టణంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులతో ఆయన ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన పార్టీపై పలు కీలక అంశాలను మాట్లాడారు. మాపై కేసులు పెట్టిన పార్టీ నాయకులను తెచ్చి ప్రజలపై రుద్దాలనుకోవడం సరికాదు. ఈ ప్రాంతంలో ప్రజలకు తెలుసు ఎవరు ప్రజల కోసం పనిచేస్తున్నారో. ఇప్పటికైనా అధిష్టానం ఆలోచించాలి. ప్రజా నాయకులుగా ఎవరు ఉన్నారో పరిశీలించాలి.పార్టీకి కష్టపడే నాయకుల, కార్యకర్తల ఆత్మస్థైర్యం దెబ్బతినేలా వ్యవహరించరాదని కోరారు. గెలిచే సీటును కోల్పోయే నిర్ణయం తీసుకోవద్దని అని విజ్ఞప్తి చేస్తున్నాం. నాయకులు, యువజన నాయకులు కార్యకర్తల అభిప్రాయాలను సైతం పరిగణలోకి తీసుకోవాలి. సర్వేలు ఎవరి వైపు ఉన్నాయో పరిశీలించాలి. మన పార్టీ నాయకులు ఇబ్బంది పడ్డ జంగారెడ్డి పల్లి గ్రామంలో పార్టీ జెండా ఎగరేసి కార్యకర్తలలో ఆత్మస్థైర్యం నింపామని గుర్తించు కోవాలని, గ్రామస్థాయిలో క్యాడర్ బలోపేతం కోసం కష్టపడ్డ నాయకుడు ఈ ప్రాంతంలో ఎవరిని అడిగినా చెబుతారు. పూర్తి నైరాశ్యంలో ఉన్న పార్టీకి ప్రాణం పోసినా నాయకుడిని పరిగణలోకి తీసుకోకుండా ఎలా నిర్ణయం చేస్తారు. కార్యకర్తల ప్రతి ఆపదలో తోడున్న నాయకుడిని కాదని వ్యక్తిగత అవస రాల కోసం పార్టీలోకి వస్తే తిరిగి పార్టీ వదలరనే నమ్మకం ఏంటి. అవతలి పార్టీలో టికెట్ రాకుంటే కాంగ్రెస్లోకి వస్తే టికెట్ ఇస్తారా... ఇన్ని రోజులు పార్టీని నమ్ముకున్న వారి భవిష్యత్తు ఏంటి పరిశీలించండి. పార్టీ అధిష్టానం కార్యకర్తల అభిప్రాయాలను లెక్కలోకి తీసుకొని టికెట్ కేటాయింపులో పునరాలోచించుకోవాలి అని గెలిచే సీటును కోల్పోవద్దులి అని అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల కార్యకర్తలు, నాయకులూ, సర్పంచులు, ఎంపీటీసీలు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల ఎన్ యూఐ, యూత్ కాంగ్రెస్,ఎస్టీ సెల్, ఎస్సీ సెల్, బీసీ సెల్ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

104 ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి



మహబూబ్ నగర్ : ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న 104 ఉద్యోగుల సమస్యలను ఈ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర నాయకులు కే గోపాల్ , జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లవెల్లి కురుమూర్తి డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో 104 ఎఫ్ డీ హెచ్ ఎస్ సిబ్బంది జిల్లా రిలే నిరసన దీక్షలో 3 వరోజు టీటీడీ కళ్యాణమండపం దగ్గరలో జరుగుచున్నది నిరసనలో భాగంగా సిబ్బంది శిబిరం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 14 సిబ్బంది న్యాయమైన కోరికలు సాధించుకోవడానికి పోరాటం పంత ఎంచుకొని సమస్యలు సాధనకై పోరాడు తున్న అభినందనలు తెలిపారు. 1 0 4 ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి నేరుగా ప్రభుత్వమే ట్రెజరీ ద్వారా వేతనాలు ఇవ్వాలని ఆరోగ్యబీమా సౌకర్యం కల్పించాలని, హెల్త్ కార్డులు ఇవ్వాలని, సొంత జిల్లాలకు బదిలీ చేయాలని, ఒకటి సున్నా నాలుగు ఉద్యోగులకు 35 సి ఎల్ ఇవ్వాలని, డాటా ఎంట్రీ ఆపరేటర్ కంప్యూటర్ ఆపరేటర్ గా గుర్తించాలని, అలాగే డ్రైవర్లకు హెవీ వెహికల్ వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.విజయవర్ధన్ రాజు ఉప్పు కలిపి న్యాయమైన కోరికలు సమంజసమైన కోరికలు నెరవేరాల్సిందిగా తెలియజేస్తూ అవసరమైతే పోరాటపంతను ఉధృతం చేసి రాష్ట్ర మొత్తం ఒకటి చేసి హక్కుల కోసం పోరాటం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సుభాష్‌చంద్ర, కార్యదర్శులు వేణు ,రమేష్, శ్రీనివాసులు ,వేణుగోపాల్ , వెంకటేశ్వర్ రెడ్డి , నిర్మల , సుజాత, ఇస్మాయిల్ , శేఖర్, రజాక్ , వినోద్ , జీకే వెంకటేష్ , రవీందర్ , చంద్రశేఖర్ , రాములు, ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఐఆర్ 15 శాతానికి పెంచాలి

- మహబూబ్‌నగర్ జిల్లా అధ్యక్షులు కే. రామదాసు



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్ అసోసియేషన్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గురువారం మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కే రామదాసు మాట్లాడుతూ అదిగో పీఆర్సీ ఇదిగో పీఆర్సీ అని ఊరించి ఉద్యోగ, ఉపాధ్యాయ , పెన్షనర్స్ సంఘాలను సంప్రదించకుండా ఏకపక్షంగా అక్టోబర్ 2న అయిదు శాతం ఐ ఆర్ ప్రకటించడం పట్ల ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు తీవ్ర నిరాశకు లోనై ఐదు శాతం ఐ ఆర్ వద్దని కనీసం 15శాతం అయినా సవరణ ప్రకటన చేసి ఒకటి జూలై నుంచి వర్తించినట్లు ఉత్తర్వులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఎస్ కిష్టయ్య మాట్లాడుతూ ప్రతినెల మొదటి తేదీనే పెన్షన్లు చెల్లించాలని బకాయి ఉన్న మూడు డిఆర్ లను ప్రకటించాలని , ఈ కుబేరులో పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే చెల్లించాలని ,అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో ఈ హెచ్ ఎస్ కింద ఐదు లక్షల గరిష్ట పరిమితితో నగదు రహిత వైద్యం చేయాలని, ఈసమస్యలే కాకుండా ఇంకా పెన్షనర్ల ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ నిరసన కార్యక్రమంలో జిల్లా ప్ర . కార్యదర్శి బీ నరసింహ, జిల్లా బాధ్యులు కే ఆంజనేయులు, జీ. రాములు, మజహారుల్లా కొత్వాల్, టీ. లక్ష్మణ్, బీ నాగరాజు, సీనియర్ నాయకులు కే .రఘుపతి రెడ్డి, శాంతన్న, సాయన్న, నరేష్ కుమార్, జనార్ధన్, ఎం కృష్ణారెడ్డి, డీ.సత్యనారాయణ, చంద్రశేఖర్, ఏ లక్ష్మయ్య, రంగస్వామి, ఉసేనయ్య, పెన్సనర్లు పాల్గొన్నారు.

50శాతం సబ్సిడీపై వ్యవసాయ పరికరాలు

పెబ్బేరు : రైతులకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ సహకారంతో 50శాతం సబ్సిడీలో వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయ విస్తరణ అధికారి ఆంజనేయులు ఒక ప్రకటనలో గురువారం తెలిపారు. ట్రాక్టర్లు, రోటవేటర్లు, డిస్క్ హరో, ఎంబి ప్లౌ, కల్టివేటర్, గొర్రు, కేజువీల్స్, గుంటక, సీడ్ కం ఫర్టిలైజర్ డ్రిల్, డ్రమ్స్ సీడర్, వరి నాటే యంత్రం, వరి నారు పోసే యంత్రం, పవర్ వీడర్, బ్రష్ కట్టర్, తైవాన్స్ స్ప్రేయర్, బ్యాటరీ స్ప్రేయర్, ట్రాక్టర్ స్ప్రేయర్, డ్రోన్ స్ప్రేయర్, పీవీసీ పైపులు, సబ్మెర్సిబుల్ పంపులు, మోనోబ్లాక్ పంపులు, డీసెల్ ఇంజిన్, హార్వెస్టర్లు, త్రేషర్లు, వేరుశెనగ డిగ్గర్, వరి గడ్డి కట్టే బేలర్లు, టార్పలిన్ కవర్లు వంటి వ్యవసాయ పరికరాలు అందుబాటులో ఉన్నవి అని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. వ్యవసాయ పరికరాలు లబ్ధి పొందడానికి జత పరచవలసినవి పొలం పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, పాస్ ఫోటో ఒకటి. పూర్తి వివరాలకు మీ వ్యవసాయ అధికారి, వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలన్నారు.

ఆర్థిక సహాయం



రేవల్లి : మండలంలోని నాగపూర్ గ్రామానికి చెందిన కోనేరు హనుమంతు హఠాత్తుగా గుండెపోటుతో మంగళవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ప్రమోద్ రెడ్డి బాధిత కుటుంబ సభ్యు లకు దహన సంస్కారాల నిమిత్తం రూ.5వేలు ఆర్థిక సహాయం పంపించారని సింగిల్ విండో చైర్మన్ రఘు, నాగపూర్ సర్పంచ్ జ్యోతి శ్రీనివాస్, ఎంపిటిసి శ్రీశైలం, మల్లేష్, నిరంజన్ బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందచేశారు.

సీసీ రోడ్లు పరిశీలన



రేవల్లి : వనపర్తి జిల్లా రేవల్లి మండలంలోని బండరావిపాకుల గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్, సీసీ రోడ్లు, మోరీలను బహుజన సమాజ్ పార్టీ వనపర్తి జిల్లా ఉపాధ్యక్షులు మిద్దె మహేష్ పరిశీలించారు. వాటర్ ట్యాంక్‌కు కట్టిన కొన్ని నెలలకే నీళ్ల బయటకు రావడం, క్రాకులు కనిపించడం, ట్యాంక్‌ను శుభ్రం చేయకుండానే నీళు విడుదల చేశా రు. మరి ఆ నీళ్లు తాగి చాలామంది జ్వరాలకు జలుబు బారినపడుతున్నారు. అదేవి ధంగా గ్రామంలో వేస్తున్న సీసీ రోడ్లు వేసిన కొద్ది రోజులకే క్రాకులు వచ్చి పగిలిపోయిందని అధికారులకు ఎన్నిసార్లు విన్నపించినా పట్టించుకో వడం లేదు. మోరీలు కొన్ని వేశారు ఆ వాటర్ ఎక్కడ వెళ్లకుండా నికి కలెక్షన్ చేయలేదు. నీళ్లు నిలవడం వల్ల దోమలు వచ్చి చాలా ఇబ్బందులు పడాల్సి వస్తుంది. అధికారులు స్పందించి వెంటనే శుభ్రం చేయాలని డిమాం డ్ చేస్తున్నాం. కార్యక్రమంలో మండల కార్యదర్శి దేవేందర్, బూత్ కమిటీ అధ్యక్షులు యాదగిరి, నాయకులు నిరంజన్ టియాన్, సురేందర్ పాల్గొన్నారు.

పట్టుదలతో శ్రద్ధ వహిస్తే లక్ష్యాన్ని చేరవచ్చు

- ఎలక్ట్రికల్ ఉద్యోగి రాజేష్ కి ఘన సన్మానం



మదనాపురం : పట్టుదలతో శ్రద్ధ చూపి చదివితే అనుకున్న లక్ష్యాన్ని చేరవచ్చని సర్పంచ్ వాకిట బ్రహ్మమ్మ సత్యం అన్నారు. మదనాపురం మండలంలో ని అజ్జకోలు గ్రామానికి చెందిన రైతు కో-ఆర్డినేటర్ రాములు గౌడ్ కుమారుడు రాజేష్ గౌడ్ ఇటీవల జేఎల్ఎం ఉద్యోగానికి పరీక్ష రాసి అన్ని పిజికల్ టెస్టులో రాణించినట్లు సర్పంచ్ తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగానికి ఎంపికైన రాజేష్‌ని గురువారం నాయకుల సమక్షంలో ఘనంగా సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి కావలి రాములు, డైరెక్టర్ కుర్వ నరసింహులు, నాయకులు జయచందర్, బాలకృష్ణ రెడ్డి, పరుషరామ్ రెడ్డి, శ్రీనివాసులు, బ్రహ్మయ్య చారి, మక్బుల్, గుగ్గిల్ల కృష్ణయ్య పాల్గొన్నారు.

చెలిమిల్ల కిష్టారెడ్డి పేట నివాసికి కానిస్టేబుల్



పెబ్బేరు : పెబ్బేరు పురపాలక పరిధిలోని చెలిమిల్ల కిష్టారెడ్డిపేటకు చెందిన కుమ్మరి వరప్రసాద్‌కు టీఎస్‌పీఎస్సీ నిర్వహించిన కానిస్టేబుల్ పరీక్షల్లో స్పెషల్ బెటాలియన్ విభాగంలో ఉద్యోగంకు అర్హత సాధించాడు. తొలి ప్రయత్నంలోనే ఉద్యోగం సాధించడం పట్ల చెలిమిల్ల కిష్టారెడ్డిపేట గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

కానిస్టేబుల్‌కు ఎంపికైనా అభ్యర్థులకు సన్మానం



ఆత్మకూరు : రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగు లకు ఎంపికైన అభ్యర్థులకు గురువారం ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో ఎంపికైన అభ్యర్థులకు సన్మానించారు. ఆత్మకూరు పట్టణం శివాజీ నగర్‌కు చెందిన దిలీప్ కుమార్ ఎంపిక కావడంతో అభ్యర్థిని మున్సిపల్ చైర్పర్సన్ గాయత్రి రవికుమార్, మండల టీఆర్ఎస్ అధ్యక్షులు రవి కుమార్ యాదవ్ సన్మానించారు.

అమరచింతలో.. అమరచింత పట్టనం ఐదో వార్డుకు చెందిన ఏ దివాకర్ కానిస్టేబుల్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా పట్టణంలోని అభ్యర్థిని చైర్మన్ మంగమ్మ నాగభూషణ గౌడ్, కో-ఆప్షన్ సభ్యులు రాజేందర్, అమరచింత మండల టీఆర్ఎస్ అధ్యక్షులు రమేష్, పట్టణ అధ్యక్షులు నర్సింలుగౌడ్, కౌన్సిలర్ రాజకుమార్ సన్మానించారు.

రెవెన్యూ డివిజన్ కోసం ధర్నా

ఆత్మకూరు : ఆత్మకూరు పట్టణంలో గురువారం రెవెన్యూ డివిజన్ సాధన సమితి, వామపక్షాల ఆధ్వర్యంలో ఆత్మకూరు పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ ప్రకటించాలని రాజీవ్ చౌక్ నందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సాధన సమితి నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల క్రితం రెవెన్యూ డివిజన్ కోసం 60 రోజులు నిరాహారదీక్ష చేశారు. ఈ సందర్భంగా సందర్శించిన నాయకులు హామీ ఇచ్చారని, అట్టి హామీని నిలబెట్టుకొని, ప్రభుత్వపరంగా డివిజన్ ప్రకటించాలని కోరారు. అదేవిధంగా ఈ ప్రాంతం 124 గ్రామాల సంస్థానంగా గతంలో ఉన్నదని, ఆత్మకూర్ ఉనికిని కాపాడుకోవడం కోసం రెవెన్యూ డివిజన్ చేయవలసిన అవసరం ఎంతైనా ఉందని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ సాధన సమితి సభ్యులు గడ్డం శ్రీనివాస్, అశోక్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, మొగిలి గంగాధర్ గౌడ్, రాబర్ట్, అశ్విని కుమార్, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

'గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించాలి'



వనపర్తి : గ్రామస్థాయిలో క్రీడాకారులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు నిర్మించటంతో పాటు 27 రకాల క్రీడా సామాగ్రిని సరఫరా చేస్తుందని వనపర్తి జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి అన్నారు. గురువారం వనపర్తి ఎంపిడిఒ కార్యాలయంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీలకు క్రీడా సామాగ్రిని అందజేశారు. అనంతరం మహిళ సంఘాల సభ్యులకు బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జడ్పి చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం గ్రామస్థాయి క్రీడాకారులను ప్రోత్సహించి వారిని క్రీడల వైపు ఆకర్షితులను చేసేవిధంగా చర్యలు తీసుకుంటుందన్నారు. క్రీడాకారులు క్రీడా సామాగ్రిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట యువజన, స్పోర్ట్స్ అధికారి సుధీర్ రెడ్డి, తహశీల్దార్ యాదగిరి, ఎంపిపి కిచ్చా రెడ్డి, ఎంపీడీఓ సుదర్శన్ ఉన్నారు.

పోలేపల్లి గ్రామ క్లస్టర్ ఇన్చార్జిగా గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి

బిజినేపల్లి : డాక్టర్ కూచుకుల్లా రాజేష్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలో ని పోలేపల్లి గ్రామానికి క్లస్టర్ ఇన్చార్జిగా నియమితులైన గుండ్లపల్లి హరీశ్వర్ రెడ్డి, ఉప్పెనమని శ్రీనివాస్, ఆధ్వర్యంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గాంగనామోని తిరుపతయ్య, బీసం కృష్ణారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొడిదల రాము ఆధ్వర్యంలో మండలం పోలేపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ కమిటీ, యూత్ కమిటీ, మహిళా కమిటీలు, బూత్ కమిటీలు వేశారు. కార్యక్రమంలో పోలేపల్లి గ్రామ నాయకులు మహేందర్, గ్రామ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలుపాల్గొన్నారు.

104 ఉద్యోగులను క్రమబద్ధీకరించాలి

- మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షులు పసియోద్దీన్

నవతెలంగాణ-కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో 15 సంవత్సరాల నుంచి ఎలాం టి ఉద్యోగ భద్రత లేకుండా చాలీచాలని వేతనాలతో ప్రజలకు సేవలు అందిస్తున్న 104 ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మెకు దిగడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి మెడికల్ అండ్ హెల్త్ రాష్ట్ర అధ్యక్షుడు పసుయోద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా 104 ఉద్యోగులు 2008 సంవత్సరం నుంచి డిఎస్సీ ద్వారా రోల్ ఆఫ్ రిజర్వేషన్ రోస్టర్ పాయింట్ పద్ధతిలో జీవో నెంబర్ 16 36 మెమో నెంబర్ 20639 ప్రకారం పూర్తిగా ప్రభుత్వం ఆధీనంలోనే డ్రైవర్లు డేటా ఎంట్రీ ఆపరేటర్లు ల్యాబ్ టెక్నీషియన్లు ఫార్మసిస్టులు సెక్రెటరీ గార్డులో దాదాపు 1350 మంది విధులు నిర్వహిస్తున్నారు. దాదాపు 15 సంవత్సరాలుగా ఎలాంటి ఉద్యోగ భద్రత లేకుండా పిఎస్సి ఏరియా హాస్పిటల్‌లో టీహబ్‌లలో పనిచేస్తున్నారు అయినా ప్రభుత్వం వారిని ఏమాత్రం గుర్తించకుండా చాలీచాలని వేతనాలు ఇస్తూ వారితో వెట్టి చాకిరీ చేయించుకుంటుందని ఆయన అన్నారు ఇప్పటికైనా సమస్యలు పరిష్కరించి సమ్మెను నివారించాలని ఆయన ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సాయిరాం, యాదగిరి, చిన్న స్వామి, రామచంద్ర, చెన్నయ్య, సతీష్ కుమార్, రవి, బాలరాజు, గోవర్ధన్ పాల్గొన్నారు.

సంక్షేమంలో తెలంగాణ ఆదర్శం

- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి
- పేదల గూడుకోసమే డబల్ బెడ్ రూమ్ ఇండ్లు

నవతెలంగాణ-పెబ్బేరు

సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం ఆదర్శంగా నిలిచిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం పెబ్బేరు మండలంలో మంత్రి పర్యటించారు. పురపాలక కేంద్రంతోపాటు మండలంలోని వైశాఖపూర్, రాంపురం, కంచిరావుపల్లి తాండ, బునాదిపూర్, సుగుర్, కొత్త సుగుర్, తిప్పాయిపల్లి, గుమ్మడం, యాపర్ల, అయ్యవారిపల్లె గ్రామాలలో పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు మండల ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. యువతకు కేసీఆర్ క్రీడా కిట్టును పంపిణీ చేశారు. పురపాలక కేంద్రంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్దిదారులకు పట్టా సర్టిఫికెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమం అమలు చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అన్నారు. పేదల గూడుకోసమే ముఖ్యమంత్రి కేసీఆర్





డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించాలని అన్నారు పెబ్బేరులో నిర్మించిన 204 డబల్ బెడ్ రూమ్ ఇండ్లలో రోడ్డు విస్తరణలో కోల్పోయిన వారికి ప్రాధాన్యత ఇచ్చామని 140 ఇండ్లకు ఇటీవలే అధికారులు లక్కీ డిప్ ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేశారని వారికి పట్టా సర్టిఫికెట్లను అందిస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన వాగ్దానాల అన్నింటిని నెరవేర్చామని భవిష్యత్తులో మీరు ఆశీర్వదిస్తే అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామన్నారు. నియోజకవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి చేశామన్నారు పెబ్బేరులో పేద జర్నలిస్టులకు 22 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు పట్టా సర్టిఫికెట్లు ఇస్తున్నామని అలాగే పెబ్బేరు శ్రీరంగాపూర్ మండలాలకు చెందిన 25మందికి ఇళ్ల స్థలాల పట్టాలు అందించామన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల లో ఇళ్ల పట్టాలు అందించామని మంత్రి వివరించారు వచ్చే ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వం వస్తుందని మళ్లీ మీ ఆశీర్వాదంతో నేను గెలుస్తానని మిగిలిన అభివృద్ధి పనులన్నీ పూర్తి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ లక్ష్మి, కమిషనర్ ఆదిశేషు, చైర్పర్సన్ వైస్ చైర్మన్ కర్ర స్వామి, విండో అధ్యక్షులు కోదండరామిరెడ్డి, కౌన్సిలర్లు, ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి, జెడ్పిటిసి పెద్దింటి పద్మా వెంకటేష్, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, టిఆర్ఎస్ నాయకులు దిలీప్‌కుమార్ రెడ్డి, వనం రాములు తోపాటు పలువురు పాల్గొన్నారు.



మండల అభివృద్ధికి కలిసి కృషి చేద్దాం : ఎంపీపీ

బల్మూరు : మండల అభివృద్ధికి అధికారులు ప్రజాప్రతినిధులను కలిసి కృషి చేద్దామని ఎంపీపీ వేనేపల్లి అరుణ నరసింహారావు అన్నారు. గురువారం మండల సర్వసభ్య సమావేశానికి ఆమె అధ్యక్షత వహించారు. సమావేశం 2గంటలకు ఆ ప్రారంభం కావలసి ఉండగా మూడున్నర గంటలకు ప్రారంభం కావడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు ఎదురు చూశారు. ఎజెండాలోని అంశాలను పూర్తిస్థాయిలో చదవకుండానే ప్రశ్నించకుండానే సాగుతుండడంతో ఎంపీటీసీలు, సర్పంచులు మధ్య మధ్యలో లేచి గ్రామాలలో విద్యుత్తు సమస్య, తాగునీటి సమస్య అంశాలపై చర్చించాలని పట్టుబట్టారు. గతంలో జరిగిన మండల సమావేశాలలో చర్చించిన అంశాలను తీర్మానించిన విషయాలపై ఏ మేరకు అభివృద్ధి పురోగతి సాధించామని పలువురు సభ్యులు ప్రశ్నించారు. సమావేశాలలో ఆయా గ్రామాల సమస్యలను ఎప్పటికప్పుడు చెప్తున్నప్పటికీ సంబంధిత అధికారులు గానీ ఉన్నతస్థాయి ప్రజాప్రతినిధులు గాని పట్టించుకోకపోవడం వలన గ్రామాలలో ఇక్కడి సమస్యలక్కడే ఉన్నాయని సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ సంబంధిత శాఖల అధికారులు కింది స్థాయి అధికారులను పంపడంతో సరైన సమాచారం లేకపోవడం విచారకరమని ఎన్నో సమావేశాలలో సమయత అధికారులు కచ్చితంగా రావాలని ఆదేశించినప్పటికీ రాకపోవడం విచారకరమన్నారు. గ్రామాల అభివృద్ధికి ప్రజాప్తినిధులుగా మనం అధికారులుగా ఉద్యోగస్తులు కలిసి పనిచేసినప్పుడే గ్రామాల అభివృద్ధి సజావుగా సాగుతుందని అన్నారు. సమావేశానికి ఆయా శాఖల అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

కలెక్టర్ కార్యాలయం ముందు ఆశా కార్యకర్తల ధర్నా

- ఉద్యోగ భద్రత కల్పించే వరకు పోరాటం కొనసాగిస్తాం
- తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జయలక్ష్మి

నవతెలంగాణ-వనపర్తి

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో 11వ రోజు సమ్మెలో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట సీఐటీయూ జిల్లా అధ్యక్షులు మండ్ల రాజు అధ్యక్షతన ఆశా కార్యకర్తలు ధర్నా చేపట్టారు. ముందు పాల కేంద్రం నుండి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 28వేల మంది ఆశా వర్కర్లు పనిచేస్తున్నారన్నారు. వీరంతా మహిళలు బడుగు బలహీన వర్గాలకు చెందినవారు ప్రారంభం నుండి ఇప్పటివరకు, ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రైనింగ్ పొందారు. రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పనిచే యడం, బీపీ, షుగర్, థైరాయిడ్, తదితర అన్ని రకాల జబ్బులను గుర్తిస్తున్నారు కానీ రాష్ట్ర ప్రభుత్వం వీరిని మాత్రం ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించకపోవడం చాలా దారుణమని ప్రభుత్వం ఉద్యమ సమయంలో ఎన్నికల సమయంలో కాంట్రాక్టు, ఔట్సో



ర్సింగ్ విధానాలను రద్దు చేస్తామని చెప్పి, అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చడం సరైన పద్ధతి కాదు కేసీఆర్ ప్రభుత్వమ, ఆశా కార్యకర్తలు అడుగుతా ఉన్నటువంటి సమస్యలు గొంతెమ్మ కోరికలు కావు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, రూ.18వేలు పెంచి ఫిక్స్‌డ్ వేతనంగా నిర్ణయించాలని చెప్పి, ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలని, ఆశలకు హెల్త్ కార్డులు ఇవ్వాలని ప్రమాద బీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం, ప్రభు త్వ ఉద్యోగులుగా గుర్తించినప్పుడు. కనీసం సంక్షేమ పథకాలు అయినా అమలు చేయాల్సిన బాధ్యత ఈ ప్రభుత్వానికి ఉంది కదా, అందుకే సంక్షేమ పథకాలను దూరం చేశావు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించమని కోరుతున్నాం. పారితోషకం లేని పనులను చేయించకూడదు, పెండింగ్‌లో ఉన్నటువంటి టిబి, లెప్రసీ, కంటి వెలుగు తదితర బిల్లులను చెల్లించాలని కోరుతున్నాం. ఆశల పని భారాన్ని తగ్గించాలని సీఐటీయూగా డిమాండ్ చేస్తున్నాం. కేంద్రం చెల్లించిన కరోనా రిస్క్ అలవెన్స్ నెలకు 1000 చొప్పున 16 నెలల బకాయి డబ్బులు వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని హెచ్చరిస్తా ఉన్నాం, ప్రభుత్వానికి ఒకే విషయం చెప్పదలశం ఆశలపై ఆధిపత్యం చేయాలనుకుంటే, చరిత్రలో బిఆర్ఎస్ ప్రభుత్వం కనుమరుగవడం ఖాయం అని చెప్పి హెచ్చరిస్తున్నాం, ఆశా కార్యకర్తలు తెలంగాణ ఆడపడుచులను ఇంగిత జ్ఞానం కూడా టిఆర్ఎస్ ప్రభుత్వానికి లేకపోవడం మహిళా సమాజాన్ని అవమానపరిచే విధంగా ప్రభుత్వ నిర్ణయం ఉంది. ఆశ కార్యకర్తల సమ్మెను సమస్యలు పరిష్కారం చేసి విరమించాలని చెప్పి కోరుతా ఉన్నాం. లేనిపక్షంలో ప్రభుత్వం ఆశల ఆవేశానికి గురికాక తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సీఐటీయూ అనుబంధం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, బుచ్చమ్మ సునీత, సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శిలు ఆర్యన్ రమేష్, సూర్యవంశం రాము. గోపాలకృష్ణ, సీఐటీయూ జిల్లా నాయకులు ఎన్ రాములు, మద్దిలేటి, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు. చిట్టెమ్మ, శ్యామల, సుజాత. సరళ. భాగ్య నారాయణమ్మ. రాణి. వివిధ మండలాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో అభివృద్ధి చేయాలి

- జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోకనాథ్ రెడ్డి

నవతెలంగాణ-వనపర్తి

స్థానిక ప్రజాప్రతినిధులు జిల్లా అధికారులతో సమన్వయం చేసుకుంటూ జిల్లా అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని జిల్లా పరిషత్ చైర్మన్ ఆర్.లోక్‌నాథ్ రెడ్డి అన్నారు. గురువారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి అధ్యక్షత వహించిన జడ్పి చైర్మన్ స్థానిక ప్రజాప్రతినిధులు, జిల్లా అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో ఎన్నికల షెడ్యూల్ రాబోతుందని, అయినప్పటికీనీ జిల్లాలో కీలకమైన తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యంలో ఎక్కడా నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ సమస్య వస్తె రైతులు తీవ్రంగా నష్టపోతారని అందువల్ల విద్యుత్ సమస్య లేకుండా చూసుకోవాలని విద్యుత్ అధికారులను సూచించారు. అదేవిధంగా పాఠశాలల్లో తాగు నీరు మరుగుదొడ్లు పారిశుద్ధంపైన ప్రత్యేక దృష్టి పెట్టాలని జిల్లా విద్యాశాఖ అధికారిని ఆదేశించారు. పిఎం శ్రీనిధి యోజన కింద వచ్చిన నిధులను సద్విని యోగం చేసుకొని పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యార్థులను క్రీడలు, ఆటలు, వ్యవసాయం వంటి వాటిని చూపించాలని, వాటిని చూసిన విద్యార్థులు ఏదో ఒకదానికి ఆకర్షితులు అయి అట్టి రంగాన్ని ఎంచుకుంటారు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న చాలా పథకాలపై ప్రజలకు, రైతులకు అవగాహన లేదని అందువల్ల లక్ష్యాలు ఆశించిన స్థాయిలో రావడం లేదన్నారు. రైతు వేదికలు, సెగ్రిగేశన్ షెడ్లు, వైకుంఠ ధామాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం జడ్పి సమావేశంలో గ్రామీణాభివృద్ధి శాఖ, పశుసంవర్ధక శాఖ జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ, జిల్లా విద్యా శాఖలపై సమీక్ష నిర్వహించారు. గ్రామీణ అభివృద్ధి శాఖ చర్చ సందర్భంగా మార్నెడ్ డి.యం.భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఆసరా పెన్షన్ పొందుతూ మరణించిన భర్తల స్థానంలో భార్యలకు ఆసరా పెన్షన్ పొందేందుకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని కానీ లాగిన్ లో అభయ హస్తం చూపించడంతో పెన్షన్‌కు అర్హత రావటం లేదన్నారు. ప్రస్తుతం లేని అభయ హస్తాన్ని లాగిన్ నుండి అధికారులు తొలగించాలని సూచించారు. అదేవిధంగా కొంతమందికి థంబ్ ఇంప్రెషన్ ఐరిష్ మ్యాచ్ కాకపోవడం వల్ల రేషన్ బియ్యం పొందలేకపోతున్నారని ఈ విషయంలో అధికారులు చొరవ తీసుకొని అర్హులైన వారికి రేషన్ బియ్యం అందే విధంగా చూడాలన్నారు. పశు సంవర్ధక శాఖలో గ్రామాల్లోని సబ్ సెంటర్లలో సిబ్బంది కానీ మందులు కానీ ఉండటం లేదని వాటిని సమకూర్చాలని కోరారు. శ్రీరంగాపూర్ జడ్పీటిసి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ స్త్రీ నిధి లక్ష్యం గత సంవత్సరం 50 కోట్లు ఉంటే ఈ సారి 25 కోట్లకు ఎందుకు తగ్గిపోయిందని ప్రశ్నించారు. ఉపాధి హామీలో భాగంగా గ్రామాల్లో టాంటాం చేయించి జాబ్ కార్డులు జారీ చేయడం తగిన పని కల్పించడం చేయాలన్నారు. అదేవిధంగా రైతులకు రుణమాఫీ ఎవరికి జరిగింది. జరగని వారికి కారణాలు ఎంటి అనేదానిపై రైతులకు అవగాహన కల్పించాలని కోరారు. హరిత హారంలో ఎవెన్యు ప్లాంటేషన్ విద్యుత్ తీగల కింద పెట్టకుండా సరైన ప్రదేశంలో నాటే



విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉద్యానవన శాఖ ద్వారా కూరగాయల సాగుకు సబ్సిడీ ప్రచారంలో డ్రిప్ ఇరిగేషన్ బదులుగా స్ప్రింక్లర్‌లను మంజూరు చేయాలని సూచించారు. ఆయా శాఖల్లో జరిగే ఔట్ సోర్సింగ్, కాంటాక్ట్ నియామకాల్లో స్థానికులకే ఉద్యోగ అవకాశం కల్పించాలని సభా దృష్టికి తెచ్చారు. వైద్య ఆరోగ్య శాఖ సమీక్ష సందర్భంగా ఘనపూర్ జడ్పీటిసి సామ్య నాయక్ మాట్లాడుతూ పాము కాటు గురి అయితే ఘనపూర్ సి.హెచ్.సి.లో మందు దొరకలేదని, అత్యవసర చికిత్సలలో ఒకటైన పాము కాటు మందులు అన్ని పి.హెచ్.సి.లలో ఉండేవిధంగా చూసుకోవాలని సూచించారు. అదనపు కలెక్టర్ యస్.తిరుపతి రావు, నేటి ఇంఛార్జి జడ్పి సి.ఈ.ఒ, (డి.ఆర్డీఓ) పి.డి. నర్సింహులు, వైస్ జడ్పి చైర్మన్ వామన్ గౌడ్, జడ్పీటిసిలు, ఎంపిపిలు, కొ ఆప్షన్ సభ్యులు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.

బతుకమ్మ చీరలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు పంపిణీ

కొల్లాపూర్ రూరల్ : మండల పరిధిలోని నార్లాపూర్ గ్రామంలో గురువారం బతుకమ్మ చీరలు, కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళలకు ముఖ్యమంత్రి కేసీఆర్ అందిస్తున్న చిరు కానుక బతుకమ్మ చీర అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని వర్గాల సంస్కృతి, సాంప్రదాయాలను గౌరవిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని మతాల పండు గలను ఘనంగా జరుపుకుంటున్నామన్నారు. విద్యార్థులు క్రీడలు, చదువు రెండింటికీ ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ప్రతి ఒక్కరూ క్రీడల్లో పాల్గొనాలన్నారు. నిరంతరం శ్రమిస్తే విజయం సిద్ధిస్తుందన్నారు. కార్య క్రమంలో నార్లాపూర్ గ్రామ సర్పంచ్ మనెమోని చిట్టెమ్మ, వెంకటయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, బిఆర్ఎస్ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

తాడూర్ : మండల కేంద్రంలో సర్పంచ్ యాదమ్మ బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు గడ్డం మాసన్న, పర్వతాలు, అనుపటి శ్రీనివాసులు, డీలర్ పద్మ, వెంకటేష్, మహేష్ పాల్గొన్నారు

తెలకపల్లి : తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న బతుకమ్మ ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వం సరపర చేసిన బతుకమ్మ చీరలను గురువారం మండల పరిధిలోని తాళ్లపల్లి, కమ్మరెడ్డిపల్లి గ్రామాలలో సర్పంచ్ భాస్కర్ గౌడ్ ఎంపీటీసీ విజయనిర్మలలు మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఎంపిటిసి విజయలక్ష్మి గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, గ్రామ సర్పంచి సుల్తాన్, డిప్యూటీ సర్పంచ్ ఈ.జానకిరామ్ రెడ్డి పాల్గొన్నారు.

బిజినేపల్లి : మండలం పాలెం గ్రామపంచాయతీ నందు మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ సర్పంచ్ గోవిందు లావణ్య నాగరాజు ఎంపీపీ పుప్పాల శ్రీనివాస్ గౌడ్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యనిర్వాహణ



అధికారి చిన్న భీరయ్య, తీగల సువర్ణ, వార్డు మెంబర్లు ఐల రవీందర్ రెడ్డి, డీలర్లు, మహిళలు పాల్గొన్నారు.

వంగూరు : రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల కార్యక్రమంలో భాగంగా గతంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి, ఆ క్రీడా ప్రాంగణంలో క్రీడలు నిర్వహించడానికి రాష్ట్ర ప్రభుత్వమే నేరుగా స్పోర్ట్స్ కిట్స్, వీధిలైట్లను పంపిణీ చేస్తుందని ఎంపీపీ బీమమ్మ తెలిపారు. గురువారం స్పోర్ట్స్ కిట్స్‌ను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రంగాపూర్ తండా సర్పంచ్ తార, కేటీఆర్ సేవ సమితి అధ్యక్షుడు అంకు సురేందర్, లాలు యాదవ్, మైనార్టీ నాయకులు నిజాముద్దీన్. యువకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

తెల్కపల్లి : క్రీడల వల్లనే సంపూర్ణ ఆరోగ్యం మానసిక ప్రశాంతత శారీరక దారుఢ్యం సాధ్యమని ఎంపీపీ కొమ్ము మధు అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీపీ కార్యాలయంలో మండలంలోని అన్ని గ్రామాలకు తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్ పంపించిన స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో భాస్కర్ ఎంపీఓ వెంకట్ ఎంపీటీసీలు ఆర్ రమేష్ లక్ష్మమ్మ విజయలక్ష్మి సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య, రైతుబంధు మండలాధ్యక్షులు జి మాధవరెడ్డి ఆ గ్రామాల సర్పంచులు పంచాయితీ కార్యదర్శులు ప్రజా ప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

యువత క్రీడల్లో రాణించాలి : ఎమ్మెల్యే

పెద్దకొత్తపల్లి : గ్రామాలలోని యువకులు విద్యార్థులు విద్యార్థినీలు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తేవాలని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి యువతకు సూచించారు. గురువారం మండల కేంద్రంలోని మార్కెట్ యార్డు దగ్గర ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిదిగా పాల్గొని పలు గ్రామాలకు క్రీడాకారులకు క్రికెట్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలను మహిళలకు అందజేశారు. అనంతరం మండల కేంద్రంలో జూనియర్ కళాశాల ఏర్పాటు కోసం ప్రోసిడగ్ ఆర్డర్ వచ్చినందుకు ఎమ్మెల్యే, పార్టీ నాయకులు మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. మహాసముద్రం గ్రామంలో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ కార్యాలయాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గణేష్ రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు పి.నాగరాజు, ఎంపీటీసీలు బెట్టరి రేణుక నాగరాజు, ప్రతాప్ రెడ్డి, చంద్రయ్య, కొత్తపేట సింగిల్ విండో అధ్యక్షులు కట్ట రాజేందర్ గౌడ్, మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి సింగారం వెంకటయ్య, మాజీ సర్పంచ్ జక్కుల నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుజ్జల పరమేష్, సర్పంచులు శ్రీనివాస్ రెడ్డి, రా%శీ%లాల్ నాయక్, సునీత శ్రీకృష్ణమాచారి, కృష్ణవేణి రాములు, యాపట్ల ఉపసర్పంచ్ అజయ్ కుమార్, రమేష్ రెడ్డి, ఎద్దులపల్లి కాశన్న, గ్రామ మాజీ అధ్యక్షులు సోమిశెట్టి రాజశేఖర్, ప్రేమ్ రాజారావు, యువ నాయకులు వంశీ గౌడ్ పాల్గొన్నారు.

ఇమ్మాన్యుయల్‌ను కలిసిన టీఎస్ యూటీఎఫ్ నాయకులు

కొల్లాపూర్ : జీహెచ్ఎంగా ప్రమోషన్ పొంది ప్రభుత్వ ఉన్నత పాఠశాల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులుగా ఇమ్మాన్యుయల్ బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా కాంప్లెక్సు పరిధిలోని టీఎస్ యూటీఎఫ్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా నాయకులు బి.నారాయణ, వరలక్ష్మి, శ్రీరాం నాయక్, శంకర్, మండల అధ్యక్షులు జి.శివుడు, ప్రధాన కార్యదర్శి రబ్బాని పాష, మండల ఉపాధ్యక్షులు కురుమయ్య, బాలాజి, రుక్మద్దీన్, మూర్తి, పాఠశాల ఉపాధ్యాయులు శ్రీకాంత్, శ్రీశైలం పాల్గొన్నారు.

రేషన్ డీలర్ల సంఘం మండల అధ్యక్షులుగా జూంపాల్

తిమ్మాజిపేట : రేషన్ డీలర్ల మండల అధ్యక్షులుగా జుంపాల్‌ను బుధవారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కమిటీని మండల రెషన్ డీలర్ల ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా జూంపాల్ ఉపాధ్యక్షులుగా కృష్ణా రెడ్డి కార్యదర్శిగా సుశీల ప్రధాన కార్యదర్శిగా రామకృష్ణ కోశాధికారిగా తిరుపత య్యను గీత ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

స్టేట్ క్రికెట్ టీంకు నలమల విద్యార్థి ఎంపిక

అచంపేట్ రూరల్ : తెలంగాణ రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు నాగర్‌కర్నూల్ జిల్లా, అమ్రాబాద్ మండలంలోని మా కళాశాల విద్యార్థి రాజేష్ రాథోడ్ ఎంపిక కావడం చాలా అభినందించదగ్గ విషయమని అమ్రాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మధన్‌మోహన్ గురువారం అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమిళనాడు రాష్ట్రంలోని చెన్నైలో నేషనల్ ఛాంపియన్ షిప్-2023 అండర్-19 విభాగంలో నిర్వహించిన క్రికెట్ పోటీలకు మా కళాశాల విద్యార్థి రాజేష్ రాథోడ్ ఎంపికైన విషయం తెలిసిందేనన్నారు. నలమల ఏజన్సీ ప్రాంతంలోని ఈ కళాశాల నుండి అనేక మంది విద్యార్థులు వివిధ రకాల క్రీడలలో రాణించడం కళాశాల గర్వించదగ్గ విషయమని ఆయన హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రస్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన రాజేష్‌ను అధ్యాపక బృందం, అధ్యాపకేతర బృందం అభినందించారు.

ఓబీసీ సెల్ మండల అధ్యక్షుల ఎన్నిక

కందనూలు/బిజనపల్లి : నాగర్‌కర్నూల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా నాగర్‌కర్నూల్ మండల ఓబిసి సెల్ అధ్యక్షునిగా ఓర్సు బంగారయ్య, బిజనపల్లి మండల ఓబీసీ సెల్ అధ్యక్షునిగా అల్లిపూర్ గ్రామానికి చెందిన మలిచెట్టి వెంకటస్వామిని నియమించారు. మాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యత ఇచ్చిన డాక్టర్ వంశీకృష్ణకి వారు కృతజ్ఞతలు తెలిపారు.

నవతెలంగాణ
3
నాగర్ కర్నూల్
శుక్రవారం అక్టోబర్ 06, 2023 www.navatelangana.com

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు : డీఈఓ

కందనూలు : నానాటికి తరిగిపోయే ఇంధన వనరులను సంరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని, ఇంధన పొదుపుపై ప్రతి విద్యార్థికి అవగాహన తప్పనిసరిగా ఉండాలనే ఉద్దేశంతోనే భారత విద్యుత్ శాఖ, జాతీయ థర్మల్ విద్యుత్ పవర్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నాగర్‌కర్నూల్ జిల్లాలోని విద్యార్థులకు చిత్రలేఖన పోటీలను నిర్వహించనున్నట్లు డీఈఓ గోవిందరాజులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు యాజమాన్య పాఠశాలల్లో 5 నుంచి పదో తరగతి చదువుతున్న విద్యార్థులకు జాతీయస్థాయిలో పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. పెయింటింగ్ అంశాలు : 1.పర్యావరణహిత జీవనశైలి, 2.ప్రకృతిని పరిరక్షించి పుడమిని కాపాడుకుందాం అనే అంశాలపైన పెయింటింగ్ ఉంటుందన్నారు. 5, 6, 7వ తరగతుల విద్యార్థుల కేటగిరి-ఏ గాను 8, 9, 10వ తరగతుల విద్యార్థులు క్యాటగిరి-బీ గాను పాఠశాల స్థాయిలో పెయింటింగ్ పోటీలు నిర్వహించి అత్యుత్తమైన రెండు పెయింటింగ్‌లను రాష్ట్రస్థాయికి ఎన్‌టిపిసి లిమిటెడ్ దక్షిణ ప్రాంతం నోడెల్ అధికారి కవాడిగూడ సికింద్రాబాద్ అను అడ్రస్‌కు అక్టోబర్ 25వ తేదీలోగా పంపించాలని తెలిపారు. విద్యుత్, ఇంధనం ఎంతో విలువైనవని, 365రోజులు వాటిని జాగ్రత్తగా ఎలా వాడుకోవాలో విద్యార్థులకు తప్పనిసరిగా సైన్స్ ఉపాధ్యాయులు వివరించాలని డీఈఓ కోరారు. మరింత సమాచారానికి జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి(9989921105)ని సంప్రదించాలన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

కల్వకుర్తి : మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కెవిపిఎస్ జిల్లా నాయకులు జగన్ డిమాండ్ చేశారు. పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికులు చేపట్టిన సమ్మెకు గురువారం ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జీవో 8 ప్రకారం ఏరియర్స్ తో కూడిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని, వారికి పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు.

సమ్మె విరమించి విధుల్లో చేరిన అంగన్వాడీలు



కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అంగన్వాడీలకు కనీస వేతన రూ.26వేలు అమలు చేయాలని ఉద్యోగ భద్రత కల్పించాలని రిటైర్మెంట్ బెనిఫిట్ టీచర్లకు పది లక్షలు ఆయాలకు 5లక్షలు ఇవ్వాలని సమస్యలు వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా సమ్మెను విరమించి అంగన్వాడీలు విధుల్లో చేరారు. విధుల్లో చేరుతున్నట్లు స్త్రీ శిశు సంక్షేమ అధికారికి సమ్మె విరమిస్తున్నట్లు వినతిపత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి పొదిల రామయ్య మాట్లాడు తూ రాష్ట్రంలో అంగన్వాడీ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని, వారికి ఉద్యోగ భద్రత కల్పించి కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని రిటర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని గత 24 రోజుల సుదీర్ఘ పోరాటంలో భాగంగా నిన్న చలో హైదరాబాద్ పిలుపునిస్తే ప్రభుత్వం దిగివచ్చి సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకో కపోతే రాబోయే రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో జిల్లా అంగన్వాడి జిల్లా నాయకురాలు వెంకటమ్మ, అంజనమ్మ జయమ్మ యాదమ్మ విజయలక్ష్మి, సుచిత్ర, రజియా, సువర్ణ, కౌసల్య, సుగుణ, అనురాధ, కృష్ణవేణి, భాగ్యమ్మ, అలివేల, జయమ్మ పాల్గొన్నారు.

అచ్చంపేట నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు బారీ ఎదురు దెబ్బ



నవతెలంగాణ-అచ్చంపేట/ఉప్పునుంతల

నియోజకవర్గంలో బీఆర్ఎస్‌కు బారీ ఎదురు దెబ్బ తగిలింది. నియోజకవర్గంలో ఎంపీపీ, జడ్పిటిసిలు, ఎంపీటీసీలు, సర్పంచులు ఇతర ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి గురువారం కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ వంశీకృష్ణ ఆధ్వర్యంలో పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు. ఉప్పునుంతల మండల సీనియర్ నాయకుడు తిప్పర్తి నరసింహారెడ్డి, ఉప్పునుంతల ఎంపీపీ అరుణ నరసింహారెడ్డి, ఉప్పునుంతల జడ్పిటిసి ప్రతాప్ రెడ్డి, ఇప్పలపల్లి లక్ష్మణ్, అచ్చంపేట జడ్పిటిసి మంత్రియ నాయక్, వ్యవసాయ కమిటీ మాజీ చైర్మన్ సీఎం రెడ్డి, అచ్చంపేట వైస్ ఎంపీపీ అమరావతి, తిరుమలాపూర్ సర్పంచ్ ప్రశాంత్ రెడ్డి, ప్రజా ప్రతినిధులు, ఇతర నాయకులు కాంగ్రెస్‌లో చేరారు. పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి వారి పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.

ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం

- నేడు లాంచనంగా సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం
- ప్రతి నియోజకవర్గంలో ఒక పాఠశాల ఎంపిక
- జిల్లాలో 4 స్కూళ్లలో ప్రారంభానికి ఏర్పాట్లు పూర్తి



నవతెలంగాణ-కందనూలు

ప్రభుత్వ పాఠశాలల్లో ముఖ్యమంత్రి అల్పాహార పథకం (సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీం) అమలుకు నాగర్‌కర్నూలు జిల్లా విద్యాశాఖ అధికారులు సన్నద్ధమయ్యారు. ఇందుకోసం ఆయా ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాల మధ్యాహ్న భోజన కార్మికులను సమాయత్తం చేశారు. నేడు ప్రతి శాసనసభ నియోజకవర్గం పరిధిలోని ఒక్కో స్కూల్‌లో ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించనున్నారు. ఇందుకు నాగర్‌కర్నూల్ జిల్లాలో సంజయ్ నగర్, అచ్చంపేట, వెల్దండ, కొండూరు 4 ప్రభుత్వ పాఠశాలలను ఎంపిక చేశారు. జిల్లాలోని 843 ప్రభుత్వ పాఠశాలల్లో 67145 మంది విద్యార్థులకు అక్టోబర్ 24వ తేదీ నుండి బ్రేక్‌ఫాస్ట్ అందనుంది. ఇప్పటికే జిల్లాలోని 843 ప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలవుతుంది. ఈ పాఠశాలల్లో 1 నుంచి పదో తరగతి వరకు చదువు తున్న విద్యార్థులకు ఉదయం అల్పాహారం కూడా సమకూర్చడానికి సీఎం బ్రేక్ ఫాస్ట్ స్కీంను అమలు చేయనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. దసరా సెలవుల తర్వాత ఈ నెల 24న ప్రభుత్వ పాఠశాలల్లో సీఎం అల్పాహార పథకాన్ని పూర్తిస్థాయిలో లాంఛనంగా ప్రారంభించనున్నట్లు అధికారులు పేర్కొంటున్నారు. ఈ నెల 6న లాంచనంగా ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు గురువారం నాగర్‌కర్నూల్ సంజయ్ నగర్ పాఠశాలను సందర్శించి, నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ నుంచి విద్యార్థులకు నూతన ప్లేట్లు, గ్లాసులను మున్సిపల్ చైర్మన్ అందజేశారు. ఈ నెల 13 నుంచి దసరా సెలవులు ఉన్నందున 6 నుంచి 12వ తేదీ వరకు ఆరు రోజుల పాటు ప్రతి నియోజకవర్గంలోని ఒక ప్రభుత్వ పాఠశాలలో సీఎం అల్పాహారం పథకాన్ని అమలు చేయాలని నిర్దేశించారు. సమర్థంగా పథకాన్ని అమలు చేయగల పాఠశాలల, ప్రధానోపాధ్యాయుడు గల పాఠశాలలను ఎంచుకున్నారు. దీంతో జిల్లాలో నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కొల్లాపూర్, కల్వకుర్తి నియోజకవర్గాల్లో ఒక్కొక్కటి చొప్పున 4 ప్రభుత్వ పాఠశాలలను సీఎం అల్పాహారం పథకం ప్రారంభానికి ఎంపిక చేయనున్నట్లు డీఈవో గోవిందరాజులు వెల్లడించారు. ప్రారంభ కార్యక్రమంలో ఆయా నియోజకవర్గం ఎమ్మెల్యేలు ఇతర ప్రజా ప్రతినిధులు పాల్గొనే అవకాశముంది. నేటి సీఎం అల్పాహారం పథకం ప్రారంభం కోసం పాఠశాలలను ఎంపిక చేయడం విద్యాశాఖ అధికారు లు పూర్తి చేశారు. ఆయా నియోజకవర్గం ఎమ్మెల్యేలు లాంఛనంగా సీఎం అల్పాహార పథకం ప్రారంభం కానుండడంతో విద్యాశాఖ అధికారులు ప్రత్యేక దృష్టి సారించారు.

> **అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం..**
>
> 
>
> జిల్లాలో ముఖ్యమంత్రి అల్పాహార పథకం కింద నాలుగు పాఠశాలలను ఎంపిక చేశారు. శుక్రవారం ఆయా నియోజకవర్గాల ఎమ్మెల్యేలతో ప్రారంభం చేసేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం.
>
> -డీఈఓ గోవిందరాజులు

ఎంతమంది విద్యార్థులకంటే..

జిల్లాలో 843 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా, ప్రాథమిక 503, ప్రాథమికో న్నత 210, ఉన్నత పాఠశాలలు 130 ఉన్నాయి. మొత్తం పాఠశాలల్లో 67145 మంది విద్యార్థులకు అల్పాహారం ప్రయోజనం చేకూరనుంది.

మండలం వారీగా..



అచ్చంపేట మండలంలో 67 పాఠశాలల్లో 4154 మంది విద్యార్థులు, అమ్రాబాద్ మండలంలో 40 పాఠశాలల్లో 2078 మంది, బల్మూరు మండలంలో 36 పాఠశాలల్లో 3627 మంది, బిజినపల్లి మండలంలో 71 పాఠశాలల్లో 6380 మంది, చారగొండ మండలంలో 19 పాఠశాలల్లో 1044 మంది, కల్వకుర్తి మండలంలో 55 పాఠశాలల్లో 4880 మంది, కోడేరు మండలంలో 40 పాఠశాలల్లో 2898 మంది, కొల్లాపూర్ మండలంలో 57 పాఠశాలల్లో 4582 మంది, లింగాల మండలంలో 32 పాఠశాలల్లో 2800 మంది, నాగర్‌కర్నూల్ మండలంలో 63 పాఠశాలల్లో 7431 మంది, పదర మండలంలో 23 పాఠశాలల్లో 1209 మంది, పెద్దకొత్తపల్లి మండలంలో 50 పాఠశాలల్లో 4901 మంది, పెంట్లవెల్లి మండలంలో 22 పాఠశాలల్లో 1511 మంది, తాడూరు మండలంలో 37 పాఠశాలల్లో 3238 మంది, తెలకపల్లి మండలంలో 40 పాఠశాలల్లో 4102 మంది, తిమ్మాజీపేట మండలంలో 42 పాఠశాలల్లో 3670 మంది, ఉప్పునుంతల మండలంలో 34 పాఠశాలల్లో 3342 మంది, ఉరుకొండ మండలంలో 23 పాఠశాలల్లో 1086 మంది, వంగూరు మండలంలో 38 పాఠశాలల్లో 2422 మంది, వెల్దండ మండలంలో 54 పాఠశాలల్లో 1790 మంది విద్యార్థులు ఉన్నారు.

జిల్లాలో 1 నుండి 5 వరకు 35420 మంది విద్యార్థులు, 6 నుండి 8 వరకు 18546 మంది, 9 నుంచి 10వ తరగతి వరకు 13179 మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. ఈ 843 ప్రభుత్వ పాఠశా లల్లోని 67145 మంది విద్యార్థులకు ఇప్పటికే ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేస్తున్నది. దీనికితోడు కొత్తగా ఈ స్కూళ్లలోని వీరందరికీ అక్టోబర్ 24 నుండి సీఎం అల్పా హార పథకం అమల్లోకి రానుంది. ప్రస్తుతం విద్యాశాఖ అధికారులు ఈ పథకం ప్రారంభ ఏర్పాట్ల బిజీలో తలమునకలయ్యారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తుండడంతో పాటు పౌష్టికాహారం అందించాలన్న ఉద్దేశంతో ఇప్పటికే సన్నబియ్యంతో రుచికరమైన మధ్యాహ్న భోజనం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నది. తాజా రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో స్కూల్ పిల్లలకు బ్రేక్‌ఫాస్ట్ అందించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారు. బడికి వచ్చే పేద విద్యార్థులు ఆకలితో ఉండవద్దనే ఉద్దేశంతో టిఫిన్ అందించనుంది. మిడ్‌డే మీల్స్ అమలులో ఉన్న పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టు కింద ముందుగా 4 పాఠశాలలను ఎంపిక చేశారు. ఈనెల 6 నుంచి ఈ 4 పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ ప్రారంభించ నున్నారు. అధికారికంగా ప్రారంభించిన తర్వాత అన్ని పాఠశాలలో అమలు చేయనున్నారు. టిఫిన్‌లో రవ్వ ఉమ్మా, పొంగల్, కేసరి, కిచిడీ వంటివి మెనూలో అందించేందుకు విద్యాశాఖ ఏర్పాట్లు చేసింది.

మంత్రి కేటీఆర్ పర్యటనను దిగ్విజయం చేద్దాం : ఎమ్మెల్యే

- ఈ నెల 8న మంత్రిచే లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు శంకస్థాపన

నవతెలంగాణ-అచంపేట్ రూరల్/పరద



ఈ నెల 8న అచ్చంపేటలో మంత్రి కేటీఆర్ పర్యటనను దిగ్విజయం చేద్దామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు పిలుపునిచ్చారు. గురువారం పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న బతుకమ్మ చీరల పంపిణీ, స్పోర్ట్స్ కీట్లు, ఉప్పునుంతల మండలానికి సంబంధించిన 17 కళ్యాణలక్ష్మీ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళల కోసం ప్రత్యేకంగా దసరా కానుకగా చీరల పంపిణీ చేస్తున్నామన్నారు. మరికొద్ది రోజుల్లో దసరా పండుగ ఉన్నందున ప్రభుత్వం పంపిణీ చేసిన బతుకమ్మ చీరలను మహిళలకు అందజేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మహిళలపై ఉన్న అభిమానంతో తన అక్కా చెల్లెలు అమ్మలతో సమానంగా భావించే కేసిఆర్ రాష్ట్రంలో ఉండే మహిళలందరికీ ఒకే రకంగా చీరలు పంపిణీ చేస్తూ సమానంగా గౌరవిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి అని కొనియాడారు. అచ్చంపేట ప్రాంతానికి సాగునీరు అందించేందుకు నిర్మాణం చేపట్టనున్న శ్రీ ఉమామహేశ్వర, లక్ష్మి చెన్నకేశవ, మద్దిమడుగు అంజన్న, నిరంజన్ షావలి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు రాష్ట్ర పురపాలక, ఐటి శాఖ మాత్యులు కేటీఆర్ శంకుస్థాపన చేసిన అనంతరం పైలాన్ ఆవిష్కరణ చేసిన అనంతరం ప్రజలు, రైతులతో భారీ బహిరంగ సభ చేపడుతున్నట్లు పేర్కొ న్నారు. బహిరంగ సభకు ప్రజలు, రైతులు, యువకులు, మహిళలు, అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ నరసింహ గౌడ్, రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు మనోహర్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ శైలజా విష్ణువర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మద్దిమడుగులో చింతమట్టం ఏకో టూరిజం పార్క్ ప్రారంభం...

అడవులను కాపాడటం మన అందరి బాధ్యత అని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే, డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. గురువారం మండల పరిధిలోని మద్దిమడుగు గ్రామంలో చింతమట్టం ఏకో టూరిజం పార్క్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పర్యావరణం కాపాడడంతో పాటు ఇతరులకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజలకు అందుబాటులో ఉండి వారికి కావాల్సిన సూచనలు, అందించడం ద్వారా వారిలో చైతన్యం ఏర్పడుతుందని, ప్రతి ఒక్కరూ కూడా భాగస్వాములవుతరాని పేర్కొన్నారు. ఈ ప్రాంతం పూర్తిగా అటవీ ప్రాంతంలో ఉంటునందున వన్యప్రాణులకు ఆటంకం కలిగించకుండా సమయస్ఫూర్తితో వ్యవహరించాలన్నారు. అనంతరం మద్దిమడుగు శ్రీ అంజనేయ స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెలంగాణ, అచ్చంపేట ప్రజలు సుభిక్షంగా ఉండాలని, త్వరలో నిర్మాణం చేపట్టబోయే ఉమామహేశ్వర, చెన్నకేశవ, నిరంజన్ షావలి, మద్దిమడుగు అంజన్న లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుల పనులపై ఎలాంటి ఆటంకాలు ఎదురైనా సత్వరమే పూర్తి అయ్యేందుకు ఆ భగవంతుడినీ కోరుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ భీక్యనాయక్, జడ్పిటిసి రాంబాబు నాయక్, వైస్ ఎంపీపీ వరుణ్, మద్దిమడుగు ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ విష్ణుమూర్తి, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్ మాదిగ, సీడబ్ల్యుడబ్ల్యు లోకేష్ జైస్వాల్, ఎఫ్ డి క్షితిజ, డీఎఫ్ రోహిత్ గోపిడి, ఎఫ్డిఓ విశాల్, స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అటవీ శాఖ సిబ్బంది, పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే ప్రగతి భవన్ ముట్టడిస్తాం

- ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వర్ధన్ పర్వతాలు

కందనూలు : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గత 11 రోజుల నుంచి సమస్యలు పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వ మాత్రం ఎలాంటి సమస్యలు పరిష్కరించకపోగా సమస్యలపై దాటవేస ధోరణి ఆలంబిస్తుందని ఆశ వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఆశ వర్కర్లు కదం తొక్కారు. సమస్యలు పరిష్కరించాలని దాదాపు రెండు గంటలసేపు ఎండలో ధర్నా చేస్తుంటే స్పందించని అధికారుల పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ కలెక్టరేట్ గేట్లను బద్దలు కొట్టి లోపలికి వెళ్లి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు వర్ధన్ పర్వతాలు మాట్లాడుతూ చాలీచాలని వేతనంతో పని చేస్తున్న ఆశ వర్కర్లకు ప్రభుత్వం ఫిక్స్‌డు వేతనం రూ.18వేలు చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. మరొకవైపు రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి అందరి సమస్యలు పరిష్కరిస్తామని వేదికలపై చెప్తున్నా ప్రభుత్వం ముందు సమస్యలు పరిష్కరించి ఆశ వర్కర్లకు సమాధానం చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణ రాష్ట్రంలో ఆశాలకు పెద్ద మొత్తంలో వేతనాలు ఇస్తున్నామని చెప్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం పక్కన ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్న ఫిక్స్‌డు వేతనం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావుకు కనిపించడం లేదా అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వ స్పందించి ఆశ వర్కర్లతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేదంటే ప్రగతిభవన్ ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, సహాయ కార్యదర్శి పొదిల రామయ్య జిల్లా ఉపాధ్యక్షులు మల్లేష్, జిల్లా కోశాధికారి కొంపల్లి అశోక్, ఆశ వర్కర్ యూనియన్ నాయకురాలు జిల్లా అధ్యక్షులు కళావతి, ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ, జిల్లా ఉపాధ్యక్షురాలు స్వప్న శ్రీదేవి, వరలక్ష్మి, శశికళ, షమీం, చంద్రకళ, శకుంతల, సువర్ణ, నాగలక్ష్మి, లక్ష్మి, శోభ, గౌరమ్మ, జయశ్రీ, వెంకటమ్మ, మానస, కృష్ణవేణి, అలివేల, నిర్మల, అనురాధ పాల్గొన్నారు.



నియోజకవర్గ అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



ఉండవల్లి : అల్లంపూర్ నియోజకవర్గ అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. గురువారం అల్లంపూర్ చౌరస్తాలోని నూతన భవన ఆస్పత్రిని ప్రారం భించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రజలకు వైద్యం అందించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైద్య రంగాన్ని , ఫార్మా మెడిసిన్ విస్తరింపజేస్తూ దేశంలోనే ఎక్కడలేని విధంగా ప్రతి గ్రామాల్లోనూ ఆరోగ్య కేంద్రాలు మున్సిపాలిటీలోని ఏరియా ఆసుపత్రిలో నియోజవర్గాల్లోను వంద పడకల ఆసుపత్రి భవనాలు నిర్మించడం జరుగుతుందని తెలిపారు. నియోజవర్గ ప్రజలు వైద్యరంగంలో ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని స్థానిక ఎమ్మెల్యే చొరతో ఆస్పత్రి భవన నిర్మాణం చేపట్టడం జరిగిందని తెలిపారు. నిర్మాణానికి భూమి పూజ కూడా మంత్రి తారక రామారావు, మంత్రిగా నేను పాల్గొన్నట్లు తెలిపారు. త్వరలోనే వైద్య సిబ్బంది పరికరాలు అన్ని సమకూరుస్తామని పేర్కొన్నారు. స్థానిక ఎమ్మెల్యే అబ్రహం అల్లంపూర్ నియోజకవర్గం వైద్య రంగంలో ఇబ్బందులను తొలగించేటట్లు కృషి చేశారని తెలిపారు. నియోజవర్గంలో కొత్తగా ఎర్రవల్లి మండలాన్ని కూడా ఏర్పాటు చేసినట్లు ప్రారంభోత్సవం చేస్తున్నట్లు తెలిపారు. ఈ మధ్యనే ఆయిల్ ఫ్యాక్టరీని కూడా ప్రారంభించడం జరిగిందని, అన్ని రంగాల్లోనూ అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశం కల్పించినందుకు మళ్లీ మీ అందరికీ ధన్యవాదాలు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే అబ్రహం మాట్లాడుతూ. ఎప్పుడు ఏ సమయం ఏమి జరుగు తుందనే సూక్తిని గుర్తు చేసుకుని తన జీవిత విశేషాలు గుర్తు చేసుకున్నారు. మూడోసారి ముచ్చటగా ఎమ్మెల్యేగా గెలిపించాలని, నియోజవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. విద్య వైద్యం అభివృద్ధి చెందాలనే ఆకాంక్షతో పాటుపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నారాయణమ్మ , ఎంపీటీసీ సులోచనమ్మ ,ఎంపీపీ సమ్మ , జెడ్పీటీసీలు, ఎంపీటీసీలు, సర్పంచులు , రైతు సమన్వయ సమితి అధ్యక్షులు , మున్సిపాలిటీ చైర్మన్లు , డైరెక్టర్లు, అధికారులు, అనాధికారులు, నాయకులు, కార్యకర్తలు అభిమానులు స్థానికులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక

- పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గురువారం గద్వాల మండలంలోని శెట్ట ఆత్మకూర్ గ్రామానికి చెందిన బీజేపీ, కాంగ్రెస్ పార్టీల నాయకులు , వార్డ్ మెంబర్ సలేంద్రర్ రెడ్డి, వార్డ్ మెంబర్ భీమన్న, కావలి కృష్ణన్న , చిన్న రాముడు , కృష్ణ , నర్సింహులు , మేకల హనుమంతు, రాజు ఆశీర్వాదం అనిల్, కుమ్మరి వెంకటన్న, కావలి హనుమంతు, గడ్డం లక్ష్మన్న , మద్దిలేటి , సవారి నాగేష్, కిరణ్ , అంజి , తాయప్ప, రమేష్ , ఆనంద్, వెంకటన్న, శేషన్న నరేష్ ,సూరి ,కుమ్మరి హను మంతు , తెలుగు హనుమంతు , మండ్ల చిన్న లక్ష్మన్న, కురుమన్న, హను మంతు , ఉదయ్ , గడ్డం రాఘవేంద్ర, గడ్డం యువ రాజు కళ్యాణ్ కార్తీక్ , లక్ష్మణ్ , నరసింహులులతో పాటు దాదాపు 50 మంది ఆ పార్టీలకి గుడ్ బై చెప్పి గురువారం ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే వారికి గులాబీ కండువా కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, కౌన్సిలర్ నరహరి, శ్రీనివాసులు, బీఆర్ఎస్ సీనియర్ నాయ కులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, నాయకులు లక్ష్మన్న హనుమంత్ రెడ్డి, మోహన్ రెడ్డి , నర్సింహులు , మేస్త్రి నర్సింహులు, వీరాంజనేయులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పేదలకు వరం 'సీఎం సహాయ నిధి '

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి



గట్టు : పేదలకు సీఎం సహాయనిధి గొప్ప వరం అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం సహాయ నిధి ద్వారా 50శాతం డబ్బులను లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందన్నారు. ఆరోగ్య పరిస్థితి బాలేక ఆసుపత్రి లో ఖర్చు పెట్టిన వాటికి సంబంధించిన బిల్లులను సీఎం సహాయనిధి పంపితే సీఎం సహాయం కింద నమోదు చేసుకోగా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందజేసినట్లు తెలిపారు. రామచంద్రారెడ్డి, సావిత్రి, మహే శ్వరిలకు ఒక్కొక్కరికీ రూ. 60వేల చెక్కులను, చిన్నలింగన్నకు రూ. 57వేల చెక్కు, నరసప్పకు రూ. 52వేల చెక్కు, బగ్గన్న, వీరేష్‌లకు ఒక్కొక్క రికీ రూ. 28వేల చెక్కు, పద్మమ్మ బీసన్నకు రూ. 24వేల చెక్కు, సంధ్య కు రూ.23 వేల చెక్కు , మాస్టర్ చరణ్ కు రూ.20వేల చెక్కును అందజేశారు. అలాగే ఆంజనేయులుకు రూ.19వేల చెక్కు, సుజాతకు రూ.16500ల చెక్కులను అందజేశారు. నాగన్నకు రూ.14500లు చెక్కులను వీరన్న కు రూ.12000ల చెక్కు,శంకరమ్మకు రూ.10500లు, సరోజకు రూ. 10వేలు, ఏసన్నకు రూ.9000 చెక్కులను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, వైస్ ఎంపీపీ సుమతి, సింగర్ విండో చైర్మన్ వెంకటేష్, గట్టు మండల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్, వివిధ గ్రామాల సర్పంచులు,ఎంపీటీసీ,యూత్ మండల అధ్యక్షుడు సంతోష్ , బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రెండవ రోజు కొనసాగిన రిలే దీక్షలు

జోగులాంబ గద్వాల : 104 కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, ఏజెన్సీ విధానాన్ని రద్దుచేసి ట్రెజరీ ద్వారా ప్రభుత్వమే జీతాలు చెల్లించాలని, ఐదు నెలల బకాయి వేతనాలు వెంటనే ఇవ్వాలని తదితర డిమాండ్ల సాధన కోసం 104 కాంట్రాక్టు ఉద్యోగులు జిల్లా కేంద్రంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం రెండవ రోజు కూడా కొనసాగాయి.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు బీచుపల్లి మాట్లా డుతూ ప్రభుత్వం తక్షణమే రాష్ట్ర నాయకత్వంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఈ నెల 7వ తేదీన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరి ంచారు. ఈ దీక్షలలో 104 కాంటాక్టు ఉద్యోగుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అతిక్ అహ్మద్, కోశా ధికారి చంద్రాములు, నాయకులు చాంద్ పాషా, రవికుమార్, ధనలక్ష్మి, భాస్కర్, శేఖర్, శ్రీహరి, మణికంత తదితరులు పాల్గొన్నారు.



ఆశాలకు ఫిక్స్ వేతనం చెల్లించాలని కలెక్టరేట్ ఎదుట ధర్నా



జోగులాంబ గద్వాల : రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లకు కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలని గురువారం కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ కార్యాలయం ధర్నా నిర్వహి ంచి ఏవో భద్ర ప్రసాద్‌కి వినతి పత్రం అందజేశారు. సీఐటీయూ జిల్లా అధ్యక్ష , కార్యదర్శులు ఏ వెంకట స్వామి , వీవీ నరసింహ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 11 రోజుల నుంచి ఆశాలకు పారితోషకాలు కాకు ండా ఫిక్స్ వేతనం రూ.18 వేల చెల్లించాలని , ప్రమాద భీమా సౌకర్యాలు కల్పించి , గుర్తింపు కార్డులు , డ్రస్సు అలవెన్స్ ఇవ్వాలని, రిటర్మెంట్ బెనిఫిట్స్ ,పెన్షన్స్ సౌకర్యం కల్పించాలని, ఆశాలపై పనిభారం తగ్గించి, వేధింపుల అరికట్టాలని, పారి తోషకాలు లేని పనులు ఆశలతో చేయించరాదని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫిక్స్ వేత్తనం నిర్ణయించి చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పద్మ సునీత మాధవి సుజాత సునీత సరస్వతి నాగ బాల రాజేశ్వరి సుజాత కాంతమ్మ అనసూయ చెన్నమ్మ భారతి నాగ ప్రమీల తదితరులు పాల్గొన్నారు.తంతంతంతంత

ఆడపడుచులకు అండగా బీఆర్ఎస్

- నేడు రాష్ట్రవ్యాప్తంగా చీరల పంపిణీ
- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ఆడపడుచులకు బీఆర్ఎస్ ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నారు. గురువారం గద్వాల నియోజకవర్గం లోని మల్దకల్ మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. ఎమ్మెల్యే చేతుల మీదుగా ఆడపడుచులకు బతుకమ్మ చీరలు అందజేశారు. ఈ ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆడపడుచులకు కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ , తెలంగాణ పండుగ బతుకమ్మకు దసరా పండుగ కానుకగా బతుకమ్మ చీరల పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. 18ఏళ్లు నిండిన వారందరికీ చీరల పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా బతుకమ్మ చీరలను పంపిణీ చేసేందుకు ఈ ఏడాది చేనేత సంఘాల ఆధ్వర్యంలో రూ.354 కోట్లతో 1.02 కోట్ల చీరలను సిద్ధం చేశారన్నారు. జరీ వివిధ కలర్ కాంబి నేషన్‌తో 250 డిజైన్లలో ఆకర్షణీయమైన చీరలు తయారు చేసినట్లు వివరించారు. 2017 నుంచి 2022 వరకు 5.81 కోట్ల చీరలను ఆడప ల్లలకు అందించినట్లు పేర్కొన్నారు. ప్రపంచ వ్యాప్తంగా తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవానికి ప్రతీకగా బతుకమ్మ పండుగ నిలిచిందన్నారు. మహిళలు ఎంతో ఉత్సాహంగా జరుపుకునే ఈ పండుగకు మహిళలందరూ కొత్త చీరలు కట్టుకోవాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ 2017 నుంచి బతుకమ్మ చీరల పంపిణీ పథకాన్ని ప్రారంభించారన్నారు. చేనేత కార్మికులకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో సిరిసిల్ల, పోచంపల్లి, గద్వాల తదితర ప్రాంతాల నేత కార్మికులు వీటిని తయారు చేస్తున్నారని పేర్కొన్నారు. బతుకమ్మ పండుగ సమీపిస్తున్న తరుణంలో రాష్ట్రంలో 18 ఏళ్లు నిండిన మహిళా, బాలికలకు చీరలను పంపిణీ చేసేందుకు టెస్కో, తెలంగాణ చేనేత జౌళిశాఖ సన్నాహాలు చేస్తున్నాయని, ఏటా కోటి మంది మహిళలకు చీరలు పంపిణీ చేయగా, ఈ ఏడాది కూడా 1.02 కోట్ల చీరలను తయారు చేసినట్లు తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారుల ఆధ్వర్యంలో చౌక దుకాణాల ద్వారా వీటిని పంపిణీ చేయనున్నామన్నారు. టెక్స్‌టైల్ శాఖ గతంలో కంటే ఎక్కువ డిజైన్లు, రంగులు, వెరైటీల్లో చీరలను తయారు చేసింది. జరీతో పాటు వివిధ రంగుల కాంబినేషన్లతో 250 డిజైన్లలో చీరలను తయారు చేసినట్లు అధికారులు తెలిపారు. తమ శాఖ 100 శాతం పాలిస్టర్ ఫిలమెంట్ నూలు చీరలను వివిధ ఆకర్షణీయమైన రంగులు, థ్రెడ్ బార్డర్‌తో తయారు చేసిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ ఎంపీపీ రాజారెడ్డి, జెడ్పీటీసీ ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ వీరన్న, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటన్న, రైతు సంఘం మండలం అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, సర్పంచులు సంఘం మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ యాకోబ్, సింగిల్ విండో వైస్ చైర్మన్ విష్ణు , వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, .బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నాగర్ దొడ్డి వెంకట్రాములు, మధు నాయకి నరేందర్, నరసింహారెడ్డి, భాస్కర్, యూత్ మండల అధ్యక్షుడు ప్రవీణ్ , బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల అభ్యున్నతికీ కృషి : ఎమ్మెల్యే





గట్టు : మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మండలంలోని 69 మంది లబ్దిదారులకు కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా గట్టు మండలం ఎలాంటి అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ వ్యాప్తంగా ప్రజల కష్టాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలో వచ్చిన వెంటనే ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో కుల, మతాలు, పార్టీలకు అతీతంగా అనేకమైన సంక్షేమ పథకాలను అమలుచేస్తున్నట్లు పేర్కొన్నారు. త్వరలో గట్టు ఎత్తిపోతల పనులు పూర్తి చేసుకుని రైతులకు రెండు పంటలకు చివర ఆయకట్టు వరకు నీళ్ల అందిస్తామని అన్నారు. ఇలాంటి మహానాయకుడు మనకు ముఖ్యమంత్రి కావడం ప్రజలందరూ అదృష్టంగా భావించాలన్నారు.

కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన వారికీ సన్మానం

గట్టు మండల కేంద్రంలోని రైతు వేదిక భవనలో బుధవారం రాత్రి విడుదలైన కానిస్టేబుల్ ఫలితాలలో గట్టు మండలంలోని కానిస్టేబుల్ ఉద్యోగాలు సాధించిన గట్టు మండల కేంద్రానికి చెందిన బోయ రామాంజనేయులు, కుర్వ మల్లేష్ , సిరాంజనేయులు , బంగారు రాజకుమార్ ఆలూర్ సత్యం లను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి పూలమాల, శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో గత ప్రభుత్వాల నిర్లక్ష్యంతో గట్టు మండలం ఆసియా ఖండంలోని అక్షరాస్యతలో చిట్ట చివరిగా ప్రాంతంగా గుర్తింపు పొందినదని, నేడు తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నేతృత్వంలో గట్టు మండలంలోని విద్యావ్యవస్థ అభివృద్ధి చెందినట్లు పేర్కొన్నారు. దీంతో ఈ ప్రాంతంలోని విద్యార్థులు చదువుకొని ప్రభుత్వం నిర్వహించిన


పోటీ పరీక్షల్లో కానిస్టేబుల్, ఉపాధ్యాయుల ఉద్యోగాలలో దాదాపుగా గట్టు మండల యువతీ యువకులు ఎక్కువ శాతం ఉద్యోగాలను సాధించారని తెలిపారు. వీరిలో కొందరూ కేసీఆర్ స్టడీ సర్కిల్ ద్వారా శిక్షణ పొంది ఉద్యోగాలు సాధించామని చెప్పడం హర్షణీయమన్నారు. భవిష్యత్‌లో మీ గ్రామానికి గద్వాల ప్రాంతానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకువచ్చి భవిష్యత్‌లో అత్యున్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.ఆయా కార్యక్రమాల్లో జిల్లా గ్రంథాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ, ఎంపీపీ విజయ్, వైస్ ఎంపీపీ సుమతి, మండల అధ్యక్షుడు రామకృష్ణ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేష్ , బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నాగర్ దొడ్డి వెంకట్రాములు, వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీ సభ్యులు, మండలం కో.ఆప్షన్ మెంబర్, బీఆర్ఎస్ నాయకులు గద్వాల తిమ్మప్ప, బజారి, రాము, హనుమంత్ రెడ్డి, వెంకటన్న గౌడ్, నారాయణ , తిమ్మప్ప , రామకృష్ణ నాయుడు, మధుసూదన్ రెడ్డి, ఆనంద్, యూత్ మండల అధ్యక్షుడు సంతోష్, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు , యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మానవత దృక్పథంతో ముస్లింల సమస్యలు పరిష్కరించండి

- ముస్లిం సంఘాల నాయకుల డిమాండ్

నవ తెలంగాణ - మహబూబ్ నగర్

సమస్యలతో బాధపడుతున్న ముస్లింల సమస్యలను రాజకీయ కోణంతో కాకుండా మానవతా దృక్పథంతో పరిష్కరించాలని పలు ముస్లిం సంఘాలు డిమాండ్ చేశాయి. గురువారం కలెక్టర్‌కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని ముస్లిం సామాజిక వర్గానికి కన్వెన్షన్ హాల్, స్మశాన వాటికలు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని, ఉర్దూగర్ మరమత్తు చేసి వినియోగంలోకి తేవాలని వారు కోరారు. ముస్లింలకు రెండు ఎకరాల ప్రభుత్వ భూమిలో రూపాయలు నాలుగు కోట్ల నిధులతో కన్వెన్షన్ హాల్ నిర్మాణం చెయ్యాలని కోరారు. నాలుగు కోర్కెలు అత్యంత న్యాయమైనవి. తక్షణం ముస్లిం సమాజానికి అవసరమైనవి. వీటిని రాజకీయాలకు



అతీతంగా సంక్షేమ దృష్టితో పరిష్కరించవలసినవి. తమరు యుద్ధ ప్రాతిపదికన పైన పేర్కొన్న డిమాండ్ నెరవేర్చాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ ఎం ఖలీల్, టీఎస్ టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , మొహమ్మద్ సలీం, ఇమాన్ కమిటీ, షేక్ ఫారూఖ్ హుస్సేన్, తెలంగాణ అల్ మేవా రాష్ట్ర అధ్యక్షులు, అల్ హజ్ డా,, నాసర్ బిన్ అహెమద్ బహియాల్ (బాబర్ షైక్), ఆల్ ఇండియా జాయింట్ సెక్రెటరీ ఆల్ ఇండియా ముస్లిం లీడర్స్ కాన్ఫరెన్స్, తదితరులు పాల్గొన్నారు.

మహిళలకు అండగా కాంగ్రెస్ : జెడ్పీ చైర్ పర్సన్



గట్టు : మండలంలోని కుచినెర్ల గ్రామంలో తిరగబడదాం .. తరిమికోడదాం కార్యక్రమంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి జెడ్పీ చైర్ పర్సన్ సరితమ్మ హాజరై, గ్రామంలోని పురవీధులలో తిరుగుతూ బీఆర్ఎస్ , బీజేపీ ప్రభుత్వాలు చేసిన అక్రమాలను ప్రజలకు తెలిపారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ జెండాను జెడ్పీ చైర్ పర్సన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జెడ్పీచైర్ పర్సన్ మాట్లాడుతూ తెలంగాణ మహిళలకు అండగా ఉండేందుకు, వారికి భరోసానిచ్చేందుకు, మహిళలను లక్షాధికారి (మహాలక్ష్మీ)ని చేసేందుకు కాంగ్రెస్ పార్టీ తీసుకువచ్చిన గొప్ప పథకం మహాలక్ష్మీ పథకం కింద మహిళలకు ప్రతినెల రూ.2500 రూపాయల నగదు అందజేస్తామని, రూ.500లకే గ్యాస్ సిలిండర్, రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, కర్ణాటక ఎన్నికల్లో మహిళలకు ప్రతినెల రూ. 2000 నగదు బదిలీ చేస్తామని హామీ ఇచ్చాం...ఇచ్చిన హామీ మేరకు 1 కోటి 10 లక్షల మంది మహిళలకు బ్యాంక్ ఖాతాల్లో ప్రతి నెలకు రూ.2,000 జమ చేస్తున్న కర్ణాటక కాంగ్రెస్ ప్రభుత్వం,కర్ణాటకలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ వసతి కల్పిస్తామని హామీ ఇచ్చి... అధికారంలోకి వచ్చిన వెనువెంటనే హామీని నెరవేర్చి మాటనిలుపుకున్నాదనితెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుం దని జోష్యం చెప్పారు. గద్వాల నియోజ కవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థిగా టీపీసీసీ అధ్యక్షు డు రేవంత్ రెడ్డి పిలుపు మేరకు.. పోటీలో ఉంటున్నట్లు తెలిపారు. ప్రజలందరి ఆశీస్సులతో గెలిపించి అసెంబ్లీకి పంపాలని కుచినెర్ల గ్రామా ప్రజలను కోరారు.ఈ కార్యక్ర మంలో కాంగ్రెస్ నాయకులు బండ్ల చంద్ర శేఖర్ రెడ్డి, అమరా వాయి కృష్ణారెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, పాతపాలెం శ్రీనివాస్ గౌడ్,గట్టు కృష్ణ మూర్తి, శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్, సత్యనారాయణ, మహా నంది రెడ్డి, నందిన్నె ఎంపీటీసీ గీత, ఆంజనేయులు, సూరి, రామన్ గౌడ్, శేషాద్రి, విజయేంద్ర, గణేష్, కురువ గోవింద్, జంగిల్, ఆనంద్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, అ ల్వాల రాజశేఖరరెడ్డి, లక్ష్మణ్ ,జనార్ధన్, జంబయ్య, అద్దల నరసింహ, యర్సన్ దొడ్డి గోవింద్, తిరుమల్, నరేష్, పాండు, గుంతాబాయి శ్రీను,సద్దనోముపల్లి ఆంజ నేయులు, ఇమ్మానేయిల్, శ్రీనివాస్ యాదవ్, వెంక ట్రాములు, ఎకే,వెంకటన్న, సురేష్, జమ్మిచేడు రాము, రవి,కంబయ్య, తిమ్మప్ప,వీరన్న గౌడ్, జన గౌడ్ లు పాల్గొన్నారు.



8న మంత్రి కేటీఆర్ గద్వాలకు రాక

- ఎంపీపీ వై.రాజారెడ్డి

మల్దకల్ : ఈ నెల 8న మంత్రి కేటీఆర్ గద్వాలకు విచ్చేస్తున్నట్లు ఎంపీపీ వై రాజారెడ్డి తెలిపారు. గురువారం మండలకేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలోని ఎంపీపీ చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంపీపీ మాట్లాడుతూ జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో 8న గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో గద్వాలలోని వైఎస్సార్ చౌరస్తాలో నిర్వహించనున్న రాష్ట్ర మున్సిపల్ ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని మండల ప్రజలకు పిలుపునిచ్చారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అభివృద్ధిలో భాగంగా నూతన కొత్త బస్టాండ్, ఇంటిగ్రేడ్ మార్కెట్‌కు సంబంధించి ప్రారంభోత్సవం, గద్వాల నియోజకవర్గ ప్రజల చిరకాల స్వప్నం మెడికల్ కళాశాలతో పాటు మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలలో మంత్రి కేటీఆర్ పాల్గొంటున్నట్లు తెలిపారు. మండలంలోని ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, సింగిల్ చైర్మన్, వైస్ చైర్మన్, సింగిల్ విండో డైరెక్టర్ లు, వార్డు మెంబర్లు, బీఆర్ఎస్ మండల, గ్రామ నాయకులు, ప్రజలు భారీ ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జెడ్పీటీసీ వై.ప్రభాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ పెద్ద ఈరన్న మండల అధ్యక్షుడు వెంకటన్న, బీఆర్ఎస్ మండల నాయకులు పెద్దపల్లి అజయ్ , బీఆర్ఎస్ మండల నాయకులు పెద్దపల్లి అజయ్, నరేందర్, నాయకి మధు, ఉపసర్పంచుల సంఘం జిల్లా అధ్యక్షుడు పాల్వాయి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

నేటి ధర్నాను జయప్రదం చేయండి

జోగులాంబ గద్వాల : తెలంగాణ ప్రైవేట్ అండ్ పబ్లిక్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పెట్రోల్ డీజిల్ ధరలు తగ్గించాలని, తది తర డిమాండ్ల సాధన కోసం ఈ నెల 6వ తేదీన శుక్రవారం ఉదయం 11 గంటలకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ అధ్యక్షులు ఏ, వెంకటస్వామి, ట్రాన్స్ పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు ఒక ప్రకటనలో తెలిపారు. పబ్లిక్ అండ్ ప్రైవేట్ ట్రాన్స్ పోర్ట్ రంగంలోని ఆటో, ట్రాలీ, జీపు, కారు, టాక్సీ, ట్రాక్టర్, డీసీఎం, లారీ తదితర వాహనాల డ్రైవర్లకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని, మోటారు వాహన చట్టం 2019 ని సవరించాలని, అడ్డాలకు స్థలాలు కేటాయి ంచాలని, పెరిగిన పెనాల్టీలను తగ్గించాలని, రూ.10 లక్షల ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని చేపట్టనున్న ధర్నాలో జిల్లాలోని పబ్లిక్ అండ్ ప్రైవేటు ట్రాన్స్‌ఫోర్ట్ వాహనాల డ్రైవర్లందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

నేడు కలెక్టరేట్ ఎదుట ధర్నా

ఉండవల్లి : ట్రాన్స్పోర్ట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఆధ్వర్యంలో జోగులమ్మ గద్వాల కలెక్టర్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఉదయం 10 గంటలకు ధర్నా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. తమ డిమాండ్ల సాధన కోసం ఆటో హమాలీ ప్రైవేటు వాహనాల యజమానాల ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. ప్రైవేటు వాహనదారులు పెద్దమొత్తంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

హామీలను అమలు చేయాలి : మాజీ ఎమ్మెల్యే

ఉండవల్లి : మంత్రి నిరంజన్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే అబ్రహంలకు చిత్తశుద్ధి ఉంటే .. పుష్కరాల సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇచ్చిన హామీలను అమలు చేయించాలని కాంగ్రెస్ పార్టీ మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్ అన్నారు. గురువారం అలంపూర్ చౌరస్తాలోని జీవీఆర్ ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన తర్వాత వైద్య సౌకర్యం కోసం వంద పడకల ఆసుపత్రి జీవో, బ్రిడ్జి వంతెన పనులు మంజూరు చేయించింది కాంగ్రెస్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు సాధించినవేనని అన్నారు. వంద పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం అటహాసంగా మారిందని డాక్టర్లు నర్సులు టెక్నీషియన్ ఎటువంటి ఏర్పాటు చేయకుండా ప్రారంభోత్సవ కార్యక్రమం చేయడం విడ్డూరంగా ఉందని ఆరోపించారు. గతంలో ప్రారంభించిన వాటిని మళ్లీ ప్రారంభించడం సిగ్గుచేటని విమర్శించారు. పుష్కరాలు సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి డిగ్రీ కాలేజీ, పాలిటెక్నిక్ కాలేజీ అభివృద్ధికి వంద కోట్లు నిధులు కేటాయిస్తానని హామీ ఇచ్చినప్పటికీ నేటికీ అమలు చేయలేదని అన్నారు. అన్ని కాంగ్రెస్ హయాంలో తీసుకొచ్చిన అభివృద్ధి పనులు నేటి ప్రారంభోత్సవాలు పేరిట మంత్రి వర్యులు రావడం విడ్డూరంగా ఉందని పేర్కొన్నారు. తిరగబడదాం తరిమికొడదాం అనే పేరుతో కాంగ్రెస్ పార్టీ నుంచి ఉదయం రెండు గ్రామాలు సాయంత్రం రెండు గ్రామాలు చొప్పున సమస్యలు తెలుసుకు ంటున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో డబుల్ బెడ్ రూమ్, రుణమాఫీ, ఉద్యోగ అవకాశాలు, గిట్టుబాటు ధర తదితర డిమాండ్లను నెరవేర్చడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీ నీ ప్రజలు నమ్మే పరిస్థితులేరన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను నెరవేస్తుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించాలని కోరారు. ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ రూ.4000 , రైతుబంధు రూ.15000, రుణమాఫీ 2 లక్షలు తదితర హామీలు అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్ , రవి పాల్గొన్నారు.



పాఠశాలకు ఫర్నీచర్ అందజేత



ఊట్కూర్ : మండలంలోని కొత్తపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాలకు బిజ్వార్ అంబాత్రయ క్షేత్ర పీఠాధిపతి ఆదిత్య పరాశ్రీ స్వామి పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపాల్ ఆహ్వానం మేరకు విచ్చేసి పాఠశాల అభివృద్ధికోసం అంబాత్రయ అమ్మ వారి శక్తిపీఠం తరపున పాఠశాల ఫర్నిచర్ కోసం విరాళంగా రూ.13000/- ఇవ్వడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపాల్ తెలిపారు. విద్యార్థులకు అమూల్యమైన సూచనలు అందించినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా స్వామి వారిని పాఠశాల బృందం సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ శాంతమ్మ, చైర్మన్ చిన్న నర్సింలు, ఉపాధ్యాయురాలు శ్వేత, శేఖర్, ఉప సర్పంచ్ నర్సింలు, వార్డ్ సభ్యులు రాజు, శ్రీధర్, అశోక్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : షీ టీమ్



నారాయణపేటటౌన్ : అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీమ్ పోలీసులు సూచించారు. గురువారం జిల్లా కేంద్రంలోని కొత్త బస్టాండ్ లో ప్రయాణికులకు, విద్యార్థులకు షీ టీమ్ పోలీసులు ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, సైబర్ నేరాలు, కొత్త వ్యక్తులు ఏమైనా తినుబండారు ఇస్తే తీసుకోరాధని, దొంగతనాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్ పోలీసులు మాట్లాడుతూ బస్టాండ్ లో, విద్యార్థులు ఇంటికి వెళ్లే సమయంలో అమ్మాయిలను వేధించిన, ఏమైన ఇబ్బందిలకు గురిచేసిన షీ టీమ్ పోలీసు నంబర్ 8712670398 కాల్ చేయలని, లేదా డయల్ 100 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో షీ టీమ్ పోలీసులు బాలరాజు, సమిన ప్రయాణికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశావర్కర్ల ర్యాలీ



నారాయణపేటటౌన్ : బడుగు, బలహీన వర్గాలకు వైద్య సేవలు అందించే ఆశా కార్యకర్తలకు ఫిక్స్ వేతనం రూ.18 వేలు చెల్లించాలని ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్ష కార్యదర్శులు జీ.వెంకట్రామా రెడ్డి , బాల్‌రామ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బాలమణి డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పార్క్ ఎదుట నిర్వహించిన సమ్మెలో వారు పాల్గొని ప్రసంగించారు. ప్రభుత్వ దవఖానాల్లో ప్రసవాల సంఖ్య పెరగడం అంటే ఆశా కార్యకర్తల శ్రమ ఫలితమేనని అన్నారు. ప్రజల్లో చైతన్యం కలిగించి ప్రభుత్వ ఆసుపత్రిలోకి ప్రజలు వచ్చేటట్టు చేయడంలో ఆశా కార్యకర్తల కృషి ఎంతో ఉందని అన్నారు. కరోనా కష్టకాలంలో తమ ప్రాణాలను పణంగా పెట్టి ప్రజల ప్రాణాలను కాపాడిన చరిత్ర ఆశా కార్యకర్తలదని పేర్కొన్నారు. ఆశా కార్యకర్తలను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం తగదన్నారు. ఆశా కార్యకర్తలకు ప్రమాద బీమా సౌకర్యం రూ.5 లక్షలు ఆశా కార్యకర్తల చేత స్యూటమి డబ్బాలను మోపించే పద్ధతిని మానుకోవాలని అన్నారు. జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులలో ఆశా కార్యకర్తలకు వేచి ఉండే గదులను ఏర్పాటు చేయాలని, ఎంతో శ్రమపడి ప్రభుత్వాసుపత్రులకు రోగులను తీసుకొస్తున్న ఆశా కార్యకర్తలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అవమానాలు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రధాన వీధులా గుండ ర్యాలీ నిర్వహించారు. కలెక్టరేట్ కార్యాలయంకు బయలుదేరుతున్న ఆశా కార్యకర్తలను శాసనపల్లి రోడ్డు వద్ద పోలీసులు అడ్డుకోవడంతో అక్కడే ఆశా కార్యకర్తలు రోడ్డుపై కేటాయించడంతో అక్కడికి వచ్చిన తహసీల్దార్‌కు తమ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కలెక్టరేట్ ధర్నా కార్యక్రమానికి తెలంగాణ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అంజిలయ్య గౌడ్ మద్దతు తెలిపి మాట్లాడారు. సీఐటీయూ జిల్లా నాయకులు గోవిందరాజు, ఆంజనేయులు, జోషి, డీ. కృష్ణయ్య ,వికలాంగుల హక్కుల జాతీయ వేదిక జిల్లా అధ్యక్షులు కాశప్ప, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి మద్దతు తెలిపి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల యూనియన్ జిల్లా నాయకులు శశికళ, అనురాధ, రాధిక ,విజయలక్ష్మి, నాగమణి ,ఆనంద, జైనబీ, జ్యోతి, విజయలక్ష్మి ,శాంతి, రాధిక, సాయమ్మ ,స్వాతి వివిధ మండలాల నుంచి వచ్చిన ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

చెవిలో పువ్వు పెట్టుకుని నిరసన ..



నారాయణపేటటౌన్ : జిల్లా కేంద్రంలోని డీఈఓ కార్యాలయం ఎదుట గురువారం మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మె శిబిరంలో చెవిలో పువ్వులు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. జీ ఓ నెంబర్ 8 ప్రకారం ఎరియార్స్ తో సహా పెంచిన వేతనాలను వెంటనే చెల్లించాలని, పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకంను స్వచ్ఛంద సంస్థలకు అప్పజెప్పరాదని , మధ్యాహ్న భోజన కార్మిక సంఘం నాయకులు వెంకటయ్య ,రవికుమార్ అన్నారు. తమ సమస్యలు పరిష్కరించేవరకు సమ్మె కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలోమధ్యాహ్నం భోజన కార్మికుల సంఘం నాయకులు యాదమ్మ, విజయలక్ష్మి, మణమ్మ శివ లీల, సరళ, పుష్పలత, మాధవమ్మ, రామేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

మాగనూర్: తమ సమస్యలు పరిష్కరించాలని పదోరోజు నిరవధిక సమ్మెలో భాగంగా మాగనూరు మండల కార్యాలయం ఎదుట మధ్యాహ్న భోజన కార్మికుల చెవిలో పూలు పెట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కో కన్వీనర్ ఆంజనేయులు మాట్లాడుతూ మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ వేతనాలు విడుదల చేయాలని, జీవో నెంబర్ 8 ప్రకారం 2022 మార్చి 15 న అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి ప్రకటించిన 2000 వేతనం ఏరియర్స్ తో కలిపి ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పీఎఫ్, ఈఎస్ఐ , ప్రమాద బీమా సౌకర్యం అమలు చేయాలని, మధ్యాహ్న భోజన కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని ,ఐదు జతల కాటన్ దుస్తులు ఇవ్వాలని, సబ్సిడీపై గ్యాస్లు ఇవ్వాలని, గుడ్లకు అదనంగా బడ్జెట్ కేటాయించాలని అన్నారు. మెనూ ప్రకారం ఉద్యోగ భద్రత రాజకీయ వేధింపులు అరికట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాగనూరు మండల అధ్యక్షురాలు ప్రమీల, లక్ష్మీదేవమ్మ, గౌసియా, సారా, శంకరమ్మ, సుగుణమ్మ సత్యనారాయణ, కృష్ణ మండల అధ్యక్షురాలు గంగమ్మ, బాబు, పార్వతమ్మ, సవరమ్మ మంగమ్మ, శారదమ్మ, సుజాత, రాధమ్మ, వెంకటమ్మ, లక్ష్మి, గజలమ్మ ఆశమ్మ, మధ్యాహ్న భోజన కార్మికులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో అల్పాహారం భేష్

– టీవీవీ ఉమ్మడి జిల్లా సమన్వయకర్త మహేష్‌గౌడ్



ఊట్కూర్ : ప్రభుత్వ పాఠశాలలో ఒకటవ తరగతి నుంచి పదవ తరగతి వరకు ప్రభుత్వం శుక్రవారం నుంచి అందజేస్తున్న అల్పాహార పథకం అభినందనీయమని, దీనిని తెలంగాణ విద్యావంతుల వేదిక స్వాగతిస్తుందని టీవీవీ ఉమ్మడి పాలమూరు జిల్లా సమన్వయకర్త బిజ్వార్ మహేష్ గౌడ్ గురువారం ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో దాదాపు 22 లక్షల మందికి పైగా పేద విద్యార్థిని విద్యార్థులు చదువుతున్నారని, అందులో దాదాపు ఆరు లక్షల మందికి పైగా విద్యార్థిని, విద్యార్థులు ఉదయం అల్పాహారం తినకుండానే పాఠశాలకు హాజరవుతున్నారని కేంద్ర విద్యా శాఖ బృందం ఇటీవల నిర్వహించిన ఒక సర్వేలో వెల్లడించిందని పేర్కొన్నారు. ఉదయం అల్పాహారం తినకపోవడం వల్ల విద్యార్థుల్లో రక్తహీనత లోపంతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. శారీరకంగా చాలా బలహీనతతో ఉంటున్నారని ఈ అల్పాహార పథకం ఏర్పాటుతో రాష్ట్రంలోని దాదాపు 28 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఇది ఎంతో మేలు చేసే పథకం అని ప్రభుత్వం ముందు చూపుతో తీసుకున్న ఈ నిర్ణయంతో నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులకు పోషకాహారం అందడంతో పాటు వారికి చదువు పట్ల ఏకాగ్రతను పెంచే దిశగా ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలు మరింత బలోపేతమయ్యే అవకాశం ఉందని అన్నారు. విద్యార్థుల శ్రేయస్సు కోసం తీసుకున్న మంచి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి మహేష్ గౌడ్ కృతజ్ఞతలు తెలిపారు.

సీఎం కేసీఆర్ హయాంలోనే సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే

ఊట్కూర్ : ముఖ్యమంత్రి కేసీఆర్ హయాంలో అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు గురువారం మండల కేంద్రమైన ఊట్కూర్ లోని మండల పరిషత్ కార్యాలయంలో గ్రామపంచాయతీలకు స్పోర్ట్స్ కిడ్స్ కుట్టు మిషన్ ల పంపిణీ కార్యక్రమనికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై పంపిణీ చేశారు. అనంతరం గ్రామపంచాయతీ భవనం ఆవరణలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. అలాగే దేవినగర్ లో సీసీ రోడ్ నిర్మాణనికి పూజ చేసి పనులను ప్రారంభం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అందజేసిన స్పోర్ట్స్ కిడ్స్ బాధ్యత పంచాయతీ కార్యదర్శి, సర్పంచ్ ల కు అప్పగించడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే దసరా పండగ సందర్భంగా బతుకమ్మ చీరలకు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.అందులో భాగంగానే మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ప్రతి గ్రామం అభివృద్ధి జరిగే విధంగా తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. అనంతరం జెడ్పీటీసీ అశోక్ గౌడ్ మాట్లాడుతూ ప్రతిపక్షల మోస పూరిత మాటలను నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహర్ రెడ్డి హయంలో అద్భుతమైన అభివృద్ధి జరుగుతుందన్నారు ఎంపీపీ ఎల్ కోటి లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ , ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి , వైస్ ఎంపీపీ ఎల్లా గౌడ్, సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి ,ఎంపీటీసీ(1) పద్మ వెంకటరెడ్డి , ఎంపీడీవో రమేష్ కుమార్, ఊట్కూర్ ఉప సర్పంచ్ హిబాద్ తుల్ రెహ్మాన్ , వార్డు మెంబర్ సమీ , కో ఆప్షన్ నెంబర్ సబ్బు , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, బీఆర్ఎస్ మండల నాయకులు లక్ష్మారెడ్డి ,సుధాకర్ రెడ్డి, శివరామరాజు , జగదీష్ గౌడ్ , జమీర్ అలీ, పొర్ల రహీం, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు , పంచాయత్ కార్యదర్శులు , నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రీడలో యువత రాణించాలి : ఎమ్మెల్యే

క్రిష్ణా : తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని , యువత క్రీడల్లో రాణించాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోనీ రైతు వేదికలో ఏర్పాటు చేసిన క్రీడా కిట్లు, బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతి గ్రామపంచాయతీలో కూడా ఏర్పాటు చేశారని అన్నారు. ఈ సందర్భంగా ప్రతి గ్రామపంచాయతీలకు వచ్చిన క్రీడా సామాగ్రి, ఆడపడుచులకు బతుకమ్మ పండుగ సందర్భంగా చీరలను, అదేవిధంగా మండలానికి వచ్చిన ఆసరా పింఛన్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పూర్ణిమ పాటిల్, ఎంపీడీఓ యశోదమ్మ, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు విజయప్పగౌడ, శివరాజ్ పాటిల్, మోనేష్, సర్పంచుల సంఘం అధ్యక్షులు వై శివప్ప, రామకృష్ణ ధని, జయలక్ష్మి తిప్పయ్య, విజయ్ గౌడ్, రాధామహదేవ్, నరసింహులు, కోఆప్షన్ మెంబర్ అబ్దుల్ ఖాదర్, నగప్ప, అక్తర్ పాషా, నరసింహ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, సురేష్, మౌలాలీ నాయకులు ప్రజలు పాల్గొన్నారు.





స్పోర్ట్స్ కిట్ల అందజేత..

నర్వ : రాష్ట్రంలో అనేక సంక్షేమ పథకాలు బీఆర్ఎస్‌తోనే సాధ్యమయ్యామని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అన్నారు. గురువారం నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను పలువురు మహిళలకు పంపిణీతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో నిర్మించిన క్రీడా ప్రాంగణాలకు సంబంధించి వివిధ స్పోర్ట్స్ కిట్లను ఆయా గ్రామాల సర్పంచులకు, పంచాయత కార్యదర్శులకు పంపిణీ చేశారు. స్పోర్ట్స్ సామాగ్రిని గ్రామాలలోని యువత సద్వినియోగం చేసుకొని క్రీడలపై అవగాహన ఎంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జయరాములు, వైస్ ఎంపీపీ వీణావతి, బీఆర్ ఎస్ మండల అధ్యక్షులు మహేశ్వర్ రెడ్డి, మండల నాయకులు దండు అయ్యప్ప, కిరణ్ ప్రకాష్ రెడ్డి, మండల నాయకులు , ఆయా గ్రామాల సర్పంచ్ లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

మండలంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం



నారాయణపేటటౌన్ : దామరగిద్ద మండలంలోని పలు అభివృద్ధి పనులు, బీ.ఆర్.ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో పేట ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి పాల్గొన్నారు. లోకుర్తి గ్రామంలో సబ్ స్టేషన్ ప్రారంభించారు. అనంతరం చెరువులో చేప పిల్లలు వదిలారు, పలు గ్రామాలలో బీఆర్ఎస్ జెండావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. మల్ రెడ్డి పల్లి గ్రామలో బిఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ, చెరువులో చేప పిల్లలు వదిలారు. కాను కుర్తి, విట్లాపూర్, గత్ప, మొగల్ మడ్క సుద్దబండ తండా గ్రామాలలో బీఆర్ఎస్ జెండా ఆవిష్కరణ, నూతన సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. నూతన గ్రామ పంచాయితీ భవనం, అంగన్ వాడీ బిల్డింగ్, ప్రైమరీ హెల్త్ సబ్ సెంటర్, మన ఊరు మన బడిలో భాగంగా ప్రైమరీ, జెడ్పీహెచ్ఎస్ భవనాల ప్రారంభోత్సవం, క్రీడా మైదానాలకు స్పోర్ట్స్ కిట్స్, తెలం గాణ ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మీ చెక్కులు, కేసీఆర్ దసరా కానుక బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు ముఖ్య నాయకులు, యువనాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



బతుకమ్మ చీరల పంపిణీ

నారాయణపేటటౌన్ : నారాయణపేట పురపాలక సంఘం పరిధి లో గల వివిధ వార్డులలో 1, 23, 24 వార్డులలో బతుకమ్మ చీరలు పంపిణీ కార్యక్రమం ప్రారంభమైనది. గురువారం మున్సిపల్ చైర్ పర్సన్, మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ మొసటి జ్యోతి రాజు, మున్సిపల్ కమీషనర్ సునీత వార్డ్ నెంబర్ 1, వార్డ్ మెంబర్ 14లలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. 23వ వార్డులో వార్డు కౌన్సిలర్ మొహమ్మద్ తఖిచాంద్ బతుకమ్మ చీరల కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఆశీర్వదించండి అభివృద్ధి చేస్తా

- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి



నర్వ: త్వరలో రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించండి అభివృద్ధి చేసి చూపిస్తామని కాంగ్రెస్ పార్టీ నారాయణపేట జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి అన్నారు. గురువారం నర్వ మండలంలోని పెద్ద కడుమూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ నాయకులు పోలీస్ చంద్రశేఖర్ రెడ్డి ఎన్నారై ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారతరత్న మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కలిసికట్టుగా పనిచేసే కాంగ్రెస్ పార్టీ గెలుపుకు కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఏడు పథకాలకు బీఆర్ఎస్ నాయకులకు చెమటలు పట్టాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గౌడ సంఘం రాష్ట్ర నాయకులు నాగరాజు గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికీ అహర్నిశలు కృషి చేస్తున్న ఏడుగురిలో ఎవరికీ అధిష్టానం టికెట్ కేటాయించిన కలిసికట్టుగా పనిచేసి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి పనిచేస్తూ రేవంత్ రెడ్డి గెలుపుకు తోడవుతామన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో టిఆర్ఎస్ చేస్తున్న పనులను ప్రజలు గమనిస్తున్నారు అన్నారు. రాబోయే రోజుల్లో టిఆర్ఎస్ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారన్నారు. ప్రభుత్వం గొప్పగా చెబుతున్న రుణమాఫీ ఎవరికి రాలేదన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం హాయంలోనే అనేక సంక్షేమ పథకాలను పెట్టడం జరిగిందని వాటిని పేర్లు మార్చి కొత్తగా పథకాలు తీసుకొచ్చినట్లు గొప్పలు చెప్పడం కాదని మక్తల్ నియోజకవర్గ నాయకులు ప్రశాంత్ కుమార్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నియోజకవర్గ నాయకులు సిద్ధార్థ రెడ్డి, బికేఆర్ ఫౌండేషన్ అధినేత బాలకృష్ణారెడ్డి,మక్తల్ మాజీ జెడ్పిటిసి లక్ష్మారెడ్డి, మాజీ ఎంపీపీ గడ్డంపల్లి హనుమంతు, గైనోళ్ల గోపాల్ రెడ్డి, నర్వ మండల అధ్యక్షుడు చెన్నయ్య సాగర్, జిల్లా నాయకులు కృష్ణారెడ్డి, మండల ఉపాధ్యక్షులు శరన్,నాగన్న గారి శ్రీనివాసరెడ్డి, వివేకవర్ధన్ రెడ్డి, కల్వాల్ ఎంపిటిసి సుధాకర్ రెడ్డి, బలరాం గౌడ్, ఆయా గ్రామాల గ్రామాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

గృహలక్ష్మి బీఆర్ఎస్ కార్యకర్తలకేనా?

- ఇతర పార్టీల వారు అర్హులు కారా!
- ఎంపీడీవో కార్యాలయం ముందు లబ్ధిదారుల ధర్నా.
- బీజేపీ ఆధ్వర్యంలో ఎంపీడీఓకు వినతి
- గృహలక్ష్మి జాబితాపై విచారణ చేపట్టాలి
- బీజేపీ మండల అధ్యక్షుడు ఎం రవీందర్ రెడ్డి.



నర్వ : తెలంగాణ ప్రభుత్వం తీసుకువచ్చిన గృహలక్ష్మి పథకము కేవలము బీఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తల కే వర్తిస్తుందా అని బీజేపీ నర్వ మండల అధ్యక్షులు మాదిరెడ్డి రవీందర్ రెడ్డి ప్రశ్నించారు. ఇతర పార్టీలలో ఉన్న పేదవారు, లబ్ధిదారులు అర్హులు కారా అని విమర్శించారు. గురువారం నర్వ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట బీజేపీ ఆధ్వర్యంలో ఆయా గ్రామాల ప్రజలతో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న గృహ లక్ష్మీ పథకాన్ని కేవలం బీఆర్ఎస్ పార్టీ నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే ఇవ్వడం జరిగిందన్నారు. ప్రభుత్వం అందించే పథకాలు అర్హులైన నిరుపేద వ్యక్తులకు మాత్రమే ఇవ్వాలి కానీ నర్వ మండల బీఆర్ఎస్ నాయకులు ,గ్రామ బీఆర్ఎస్ నాయకులు, గ్రామ బీఆర్ఎస్ సర్పంచులు వారికి అనుకూలమైన వ్యక్తులకు, వారి పార్టీకి సంబంధించిన నాయకులకు, కార్యకర్తలకు మాత్రమే ఇండ్లు మంజూరు చేయడం సరికాదన్నారు. గృహలక్ష్మి పథకం లబ్ధిదారుల ఎంపికపై విచారణ చేపట్టి అర్హులైన లబ్ధిదారులకు గృహలక్ష్మి అందే విధంగా అధికారులు ప్రజా ప్రతినిధులు చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం ఎంపీడీవో కు వినతి పత్రాన్ని అందజేస్తూ ఎంపికపై విచారణ జరిపి నిజమైన లబ్ధిదారులకు గృహలక్ష్మి పథకాన్ని వర్తింపజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్య,జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి మాజీ ఎంపీటీసీ అయ్యన్న,జిల్లా దళిత మోర్చా బిజెపి కార్యదర్శి పి ఆంజనేయులు,బిజెపి జిల్లా నాయకులు వావిళ్ళ నరేందర్ రెడ్డి,బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు వావిళ్ళ రవికుమార్ రెడ్డి ,బిజెపి మక్తల్ అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ రాయచూరు శ్రీనివాస్ రెడ్డి,మండల బిజెపి ఉపాధ్యక్షులు నరసింహులు గౌడ్ ,మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు చెవుల కృష్ణయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ మెట్ల నరేందర్ రెడ్డి, లక్కడి దొడ్డి గ్రామ బిజెపి అధ్యక్షుడు దేవన్న,యువ నాయకులు,సందీప్ రెడ్డి,నరేష్ రెడ్డి,చాకలి నాగరాజు తదితర నాయకులు పాల్గొన్నారు.

సంస్కరణలు, సంక్షేమ పథకాలు ప్రజల అవసరాలను తీర్చలేవు

- రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ రామచంర్



ఊట్కూర్ : సంస్కరణలు, సంక్షేమ పథకాలు ప్రజల మౌలిక అవసరాలను తీర్చలేవని సీపీఐ ఎంఎల్ ప్రజా పం థా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కేజీ రామచంర్ అన్నారు మండలంలో బిజ్వార్ గ్రామంలోని శ్రామిక భవన్ లో సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి రాజకీయ శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. పార్టీ జిల్లా కార్యదర్శి బీ. రాము ప్రారంభోపన్యాసం చేశారు . ఎన్నికలు వాటి చరిత్ర అనే అంశంపై సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కేజీ. రామచందర్, దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు, జాతీయ పరిస్థితులపై రాష్ట్ర నాయకులు ఎం. కృష్ణ, బోధించారు. రాష్ట్ర నాయకులు కేజీ రామచందర్, ఎం. కృష్ణ మాట్లాడుతూ పార్లమెంటు అసెంబ్లీ ఎన్నికలలో కమ్యూనిస్టు పార్టీలు ప్రజల మౌలిక సమస్యల కోసం పోరాట వేదికగా ఉపయోగించుకోవాలన్నారు. పాలకవర్గాల స్వభావాన్ని బట్టబయలు చేసి వర్గ పోరాటాలు నిర్మించాలన్నారు. దేశంలో దరిద్రుల సంఖ్య 30శాతంగా ఉందని, అధికారిక లెక్కల ప్రకారంగా పేదరికం 50 శాతానికి పైగా ఉందని, 15 కోట్లకు పైగా నిరుద్యోగులు ఉన్నారన్నారు. బిలియనీర్, కార్పొరేటర్ దగ్గర సంపద కేంద్రీకృతమవుతుందన్నారు. దేశవ్యాప్తంగా (ఎల్ పీసీ) లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్) అమలవుతున్న దశలో పాలకవర్గ పార్టీలు ఎన్నికల సమయంలో ప్రజలకు అనేక వాగ్దానాలు చేస్తున్నాయి. విద్యా, వైద్యం, విద్యుత్, టెలీ కమ్యూనికేశన్, తదితర ప్రైవేటు సంస్థలను ప్రభుత్వ రంగ సంస్థలుగా మార్చుతామని పార్టీలు గ్యారెంటీ కార్డులు ఇవ్వడం లేదు.. చెప్పడం లేదు.. ఉపాధి నిరుద్యోగం అనేక రంగాల్లో సంక్షోభాలు పెరుగుతున్నాయన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ నిరంకుశంగా, ఫాసిస్టు విధానాలను అమలు అమలు చేస్తున్నదని, పోరాడే పార్టీల ప్రతిపక్ష పార్టీల పత్రికల మేధావుల హక్కులను హరించి వేస్తున్నదని అన్నారు. ఫాసిస్టు మతోన్మాద సామ్రాజ్యవాద వ్యతిరేకంగా పార్టీలను ఓడించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నారాయణపేట డివిజన్ కార్యదర్శి కాశీనాథ్, మక్తల్ డివిజన్ కార్యదర్శి సలీమ్, జిల్లా నాయకులు కాలేశ్వర్, యాదగిరి,కిరణ్, బోయిన్పల్లి రాము, జయలక్ష్మి, జిల్లాలోని ప్రజా సంఘాల నాయకులు వెంకట్ రెడ్డి, సిద్దు ,ఈశ్వర్, కొండ నరసింహులు, ప్రశాంత్, హాజీమలంగ్, ఎదురింటినరసింహ, అరుణోదయ అంజి, మల్లేష్, రామాంజనేయులు, సర్పంచులు కృష్ణయ్య సావిత్రమ్మ, పీ ఓ డబ్ల్యు నాయకులు శారద, సౌజన్య, మండలాల బాధ్యులు బిజ్వార్ పార్టీ నాయకులు గోవర్ధన్ రెడ్డి ,తిరుమలేష్, బాలకిషన్ గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు ఎమ్మెల్యే రాక

ఆత్మకూర్ : ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో వివిధ కార్యక్రమాలు కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ, మరియు గృహ లక్ష్మీ ప్రొసీడింగ్స్ కాపీలు అందజేత, బతుకమ్మ చీరల పంపిణీ, మొదలగు కార్యక్రమాలకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి హాజరవుతున్నట్లు ఆత్మకూరు టిఆర్ఎస్ మండల అధ్యక్షులు కుమార్ యాదవ్, అమర చింత మండల టిఆర్ఎస్ అధ్యక్షులు రమేష్ ముదిరాజ్,ఒక పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.

తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యం

వతెలంగాణ పెద్దకొత్తపల్లి : తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తేనే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సాధ్యమవుతుందని జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పగిడాల శ్రీనివాసులు అన్నారు. ఇంటింటికి తెలుగుదేశం పార్టీ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో గత మూడు రోజులుగా ఇంటింటికి తెలుగుదేశం అభివృద్ధి పనులను గురించి ప్రజల సమస్యల గురించి తెలుసుకొన్నారు. నాలుగో రోజు బుధవారం బస్టాండ్ లోని దుకాణాలలో, హెూటలలో, ప్రజలు ఉన్నచోట కి వెళ్లి తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధిని గురించి తెలుపుతూ తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే చేపట్టే కార్యక్రమాలను గురించి వివరించారు..బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చి 9 సంవత్సరాల దాటుతున్న నిరుద్యోగులకు గాని, బడుగు బలహీన వర్గాల కానీ, మహిళలకు గాని, ఎటువంటి సహాయ సహకారాలు అందించలేదని, వంట గ్యాస్ ధరలు పెంచడం, ఎస్సీ, బీసీ, ఎస్టీ, మైనార్టీలకు అందించే రుణ సౌకర్యాలను పక్కనపెట్టి కొత్త పథకాల పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. దీనికి తోడు నిత్యవసర సరుకులను పెంచి బీద, మధ్యతరగతి ప్రజల నడ్డి విడిచారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మైబూస్, టిడిపి నాయకులు సత్యనారాయణ, ఉడత రామస్వామి యాదవ్ ,జి నాగ శేషు, చంద్రబోస్ రెడ్డి, నోగులయ్య, కురుమయ్య, జగదీశ్వర్ ఇతరులు పాల్గొన్నారు.

